ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం

# వార్త



ఆదివారం 04, జూన్ 2023 16 పేజీలు




2 లో..

## వర్షాభావంతో నష్టపోయిన రైతులకు..

## రూ.228 కోట్ల ఆర్థిక సాయం

-ఎకరాకు రూ. 10 వేలు, ఖమ్మం జిల్లాకు 23 కోట్లు

-నేటి నుండి పంపిణీ చేయనున్న ప్రభుత్వం

-రైతు ఉత్సవాల్లో ప్రకటించిన మంత్రి పువ్వాడ

## సాధించిన ప్రగతి స్ఫూర్తిగా మరిన్ని విజయాలు సాదిద్దాం

21 రోజుల పాటు దశాబ్ది ఉత్సవాలు విజయవంతం చేద్దాం

2వ పేజీలో...

రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు ముందుకు రావాలి

జిల్లాలో రైతు దినోత్సవ విజయవంతం పట్ల కలెక్టర్ హర్షం

రైతు దినోత్సవంలో పాల్గొన్న కలెక్టర్ అనుదీప్, ఎమ్మెల్యే


## సురక్షా దినోత్సవ్ ర్యాలీని విజయవంతం చేయాలి

పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్

16వ పేజీలో...




















# సర్కారు బడుల్లో విద్యార్థులు పెరిగేనా ?




**మెరుగు పడిన వసతులు**

**వెక్కిరిస్తున్న ఉపాధ్యాయుల ఖాళీలు**

కరకగూడెం,ప్రభాతవార్త: ప్రభుత్వం పాఠశాలలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏటా వేసవి సెలవుల అనంతరం బడి బాట కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.మన ఊరు..మన బడి..మన బస్తీ.. మన బడి పథకం కింద ఎంపిక చేసిన పాఠశాలల్లో మెరుగైన మౌలిక వసతులను కల్పించడంతో పాటు ఆకర్షణీయ రంగులతో ఆయా పాఠశాలలను ముస్తాబు చేస్తోంది.

ఇంగ్లీష్ మీడియంలో విద్యా బోధన చేస్తోంది. ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్స్, యూని ఫామ్స్ అందిస్తోంది.సన్న బియ్యం భోజనంతో పాటు వారంలో మూడు రోజులు కోడిగుడ్లు, ప్రతిరోజు రాగి జావ,కిచిడి,వెజిటేబుల్ బిర్యానీతో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేసేందుకు మెనూను ఖరారు చేసింది.ఇన్ని చేస్తున్నా ప్రభుత్వం అత్యంత కీలకమైన ఉపాధ్యాయుల పోస్టులను భర్తీ చేయడం లేదు.దీంతో అరకొరగా ఉన్న ఉపాధ్యాయులతో విద్యార్థులు చదువులు అంతంత మాత్రంగానే సాగుతున్నాయి.ఉన్న ఉపాధ్యాయులు పదోన్నతులు,బదిలీలకు నోచుకో లేదు.కొత్తగా నియామకాలను చేపట్టక పోవడంతో ప్రధానోపాధ్యాయులు,మండల విద్యాధికారులు జిల్లా విద్యాధికారులు పోస్టులు ఖాళీగా వెక్కిరిస్తున్నాయి. అదనపు భారంతో విధులు సక్రమంగా నిర్వహించలేక పోతున్నామని నియామకాలు, పదోన్నతులు, బదిలీ ప్రక్రియ చేపట్టాలంటూ ఉపాధ్యాయ సంఘాలు కోరుతున్నా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు.2020..21 లో కోవిడ్ కారణంగా విద్యా వాలంటీర్లను తొలగించిన రాష్ట్ర ప్రభుత్వం తర్వాత వారిని విధుల్లో చేర్చుకో లేదు.గతేడాది ఆగస్ట్ వరకు కూడా పాఠ్యపుస్తకాలు, యూని ఫామ్‌లు అందించలేదు.స్కావెంజర్లు కొరతతో పాఠశాలలు అపరి శుభ్రంగా మారాయి.లేక అపరిశుభ్ర వాతావరణంతో కొత్తగా చేరిన విద్యార్థులు కూడా తిరిగి ప్రైవేట్ స్కూళ్లకు వెళ్లారని,మౌళిక వసతులుతో పాటు ఈ సారైనా యూనిఫాం.పాఠ్యపుస్తకాలు,నోట్ పుస్తకాలు సకాలంలో అందించాలని సూచిస్తున్నారు. ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు పూర్వ వైభవం తెచ్చేందుకు ప్రయత్నాలు ముమ్మరం చేసిన రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల ఖాళీల భర్తీ, పదోన్నతులు, బదిలీలు విద్యావాలంటీర్ల నియామకాలపై ఆలోచించక పోవడంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరేందుకు విద్యార్థులు,వారి తల్లి దండ్రులు విముఖత వ్యక్తం చేస్తున్నారు,దీనితో ఆశించిన ప్రయోజనం చేకూరడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతుంది.నైపుణ్యం కలిగిన సబ్జెక్ట్ టీచర్లను.ప్రధానోపాధ్యాయులను మండల,జిల్లా విద్యాశాఖ అధికారుల నియామకం చేపట్టక పోవడంతో ప్రభుత్వం ఎన్నిప్రయత్నాలు చేసిన పిల్ల భవిశ్యతను దృష్టిలో ఉంచుకొని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించడం లేదు.రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల నియామకాలపై దృష్టి సారించడం ద్వారా ప్రభుత్వ పాఠశాలలు కొంతైన మెరుగు పడే అవకాశాలుంటయని ఉపాధ్యాయ సంఘాలు,విద్యావేత్తలు,విద్యాభిమానులు సూచిస్తున్నారు

**మన ఊరు..మన బడి తో ఆదునిక హంగులు**

మన ఊరు..మన బడి...మన బస్తీ... మనబడి పథకంలో ఎంపికైన పాఠశాలల్లో ఆదునిక హంగులను కల్పిస్తున్నారు.మండలంలో కొన్ని పాఠశాలలను ఆదునీకరించేందుకు ఎంపిక చేసి పనులను ప్రారంభించింది.ఇప్పటి వరకు సగానికి పైగా ఈ స్కూల్స్‌ఈ పథకం కింద అదనపు తరగతి గదులు,ప్రహరీగోడ, విద్యుదీకరణ, వంటగది, మంచినీటి సౌకర్యం, మరుగు దొడ్లు,ఆకర్షనీయమైన పేయింటింగ్స్ వంటివి చేపడుతున్నారు.

**శనివారం నుంచి బడిబాట**

జూన్ 3వ తేదీ నుంచి 9 వ తేదీ వరకు బడిబాట కార్యక్రమాన్ని గ్రామాలు,పట్టణాల్లో నిర్వహించాలని విద్యాశాఖ ఉపాధ్యాయులను ఆదేశించింది. ఈ సందర్భంగా విద్యార్థులను చేర్పించేందుకు ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలు ప్రభుత్వం నుంచి అందిస్తున్న సహకారం ప్రయోజనాలను వివరిస్తూ కరపత్రాలను రూపొందించారు.



## వర్షాభావంతో నష్టపోయిన రైతులకు రూ.228 కోట్ల ఆర్థికసాయం

ఖమ్మం, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవరోజు రైతు దినోత్సవం సందర్భంగా రఘునాథపాలెం, రాంక్యా తండా రైతు వదికలో ఏర్పాటు చేసిన రైతు సంబరాల్లో ముఖ్యమంత్రి అతిధిగా హాజరై రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడారు. తెలంగాణలో ఇటీవల కురిసిన వడగాళ్ల వానలు, అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు కేంద్రం సిఫారుల కంటే అధికంగా ఎకరాలకు రూ. 10 వేల చొప్పున సహాయ పునరావాస సాయాన్ని సీఎం కేసీఆర్ ప్రకటించారని ఆయా సాయం నేటి నుండి రైతులకు పంపిణీ చేయనున్నట్లు చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా వర్షాభావంతో నష్టపోయిన రైతులకు సీఎం కేసీఆర్ రూ. 228 కోట్ల ఆర్థికసాయం ప్రకటించడం ఒక్క కేసీఆర్‌కే సాధ్యమన్నారు. రఘునాథపాలెం మండలంలోని తండాలను గ్రామపంచాయతీలుగా చేసుకున్నామని చెప్పారు.

## రైలు ప్రమాదం పట్ల ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా దిగ్భ్రాంతి

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3:

ఒరిస్సా రాష్ట్రంలోని బాలసోర్ జిల్లా బహనాగ రైల్వే స్టేషన్ సమీపంలో పట్టాలు తప్పి కోరమండల్ ఎక్స్‌ప్రెస్ ప్రమాదం జరగడం పట్ల ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆయన శనివారం విలేకరులతో మాట్లాడారు. రైలు ప్రమాదం అత్యంత దురదృష్టకరమైన సంఘటన అని, ఈ ఘోర ప్రమాదంలో పలువురు మృత్యువాత పడటంతోపాటు మరెందరో తీవ్రగాయాలపాలు కావడం పట్ల ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఈ ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగు రీతిలో ఆదుకుని వారికి భరోసా కల్పించాలని ఆయన కోరారు. ఈ ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.



## సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించ వచ్చు

**-అడవిముత్తారం ఎస్ఐ సుధాకర్ దాసరి**

**-రేగులగూడెంలో సీసీ కెమెరాలపై అవగాహన**

మహాముత్తారం, జూన్ 3, ప్రభాతవార్త

సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించ వచ్చని మహాముత్తారం(అడవి ముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి అన్నారు. శనివారం మండలంలోని రేగులగూడెం గ్రామంలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలను గ్రామాలలోని ప్రధాన కూడలల్లో పెట్టుకోవడం వలన నేరాల తగ్గుముఖం పట్టే అవకాశాలు ఉంటాయని అన్నారు. గ్రామంలో నేరపూరిత వాతావరణం ఉండకుండా ప్రశాంత వాతావరణంలో ఉండే విధంగా సీసీ కెమెరాలు దోహద పడుతాయన్నారు. కావున ప్రతి ఒక్కరూ సీసీ కెమెరాలు ఏర్పాటుకు కోసం ముందుకు రావాలని వారికి ఎస్ఐ సుధాకర్ అవగాహన కల్పించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ దేవేందర్ రెడ్డి, ట్రాక్టర్ యూనియన్ సభ్యులు, కిరాణ దుకాణ వ్యాపారులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# సాధించిన ప్రగతి స్ఫూర్తిగా మరిన్ని విజయాలు సాదిద్దాం




కొత్తగూడెం, జూన్ 3 - ప్రభాతవార్త:

తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన అనంతరం వ్యవసాయ రంగంలో సాధించిన స్ఫూర్తితో మనందరం సమిష్టిగా రానున్న రోజుల్లో మరిన్ని గొప్ప విజయాలు సాదిద్దామని జిల్లా కలెక్టర్ అనుదీప్ అన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నేపద్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా రైతు దినోత్సవం వేడుకలు 67వ వ్యవసాయ క్లస్టర్లలో ఘనంగా నిర్వహించామని, భాగస్వాములైన ప్రతీ ఒక్కరినీ ఆయన అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో చేసిన అభివృద్ధిని, రైతు సంక్షేమ పథకాలను వివరించారని అన్నారు. వ్యవసాయ శాఖ ముద్రించిన మన తెలంగాణ దేశానికి అన్నపూర్ణ, పంటలను నెల ముందస్తుగా సాగు చేద్దాం అనే ప్రచార కరపత్రాలను రైతు వేదికల్లో అందజేశామని అన్నారు. జగన్నాథపురం, లోతువాగు, సుజాతనగర్ రైతు వేదికల్లో జరిగిన రైతు దినోత్సవంలో కలెక్టర్ పాల్గొని రైతులకు 2014 ముందు తర్వాత వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిని తెలియజేశారు. తెలంగాణ స్వరాష్ట్రం ఏర్పడిన వెంటనే సీఎం కేసీఆర్ నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిందని, దశాబ్ది వేడుకల్లో రైతు దినోత్సవం జరపడం వ్యవసాయానికి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యతకు నిదర్శనం అన్నారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, సాగుకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌తో పాటు రైతుల సంక్షేమం, అభివృద్ధిని కాంక్షించి దేశంలోనే ఎక్కడా లేని విధంగా రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలను అమలు చేస్తోందని, రైతులు మోడల్, శాస్త్రీయ విధానంలో సాగును చేపట్టేందుకు వీలుగా వ్యవసాయ శాస్త్రవేత్తలతో సలహాలు, సూచనలు ఇప్పించేందుకు రైతులు వ్యవసాయ అభివృద్ధిపై సమాలోచనలు జరిపేందుకు రైతు వేదికలను నిర్మించామన్నారు. జిల్లాలో రైతు దినోత్సవం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. రైతులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారని, వేడుకల్లో భాగస్వాములైన వారందరికీ ఆయన అభినందించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల నేపద్యంలో శనివారం జిల్లా వ్యాప్తంగా రైతు దినోత్సవం విజయవంతం కావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇదే స్ఫూర్తితో 21వ తేదీ వరకు జరగనున్న కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆయన పేర్కొన్నారు. సుజాతనగర్ క్లస్టర్‌లో రైతులతో సహపంక్తి భోజనం చేశారు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన పొంగులేటి



*తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త*

ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మండల పరిధిలోని అంజనాపురం గ్రామంలో ఇటీవల వివాహం చేసుకున్న నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా నూతన వస్త్రాలను బహుకరించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ ఛైర్మన్ మువ్వా విజయబాబు, డిసిసిబి డైరెక్టర్ తుళ్ళూరు బ్రహ్మయ్య, జిల్లా నాయకులు గోపిశెట్టి వెంకటేశ్వర్లు, పగడాల లచ్చిరెడ్డి, గొడుగునూరి లక్ష్మీరెడ్డి, ఎర్రి నరసింహారావు, గుమ్మా రోశయ్య, బండారుపల్లి రాము, గోవిందు శ్రీనివాసరావు, గణేశుల రవి, తూము నరసింహారావు, నల్లగొర్ల కృష్ణయ్య, షేక్ యాకూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న బడిబాట



*మహబూబాబాద్ రూరల్, జూన్3, ప్రభాతవార్త*

ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఉపాధ్యాయులు తెలిపారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని మాధాపురం గ్రామంలో ఉపాధ్యాయులు సర్పంచ్ బొబ్బ పద్మావెంకటరెడ్డితో కలసి ప్రతి ఇంటికి వెళ్లి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్యతోపాటు, ఉన్నతమైన విద్యను అభ్యసించిన ఉపాధ్యాయులచే నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. అందుకు ప్రతి ఒక్కరు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని తల్లిదండ్రులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సురక్షదివాస్‌ను విజయవంతం చేయాలి

*మహబూబాబాద్, జూన్3, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు జిల్లా పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సురక్షా దినోత్సవ వేడుకలలో జిల్లా ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రతి ఒక్కరు పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ కోరారు. సురక్షా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉదయమే పోలీస్ వాహనాలతో భారీ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ఎన్‌టిఆర్ స్టేడియం నుండి తహశీల్దారు కార్యాలయం వద్ద ర్యాలీ ముగుస్తుందని అన్నారు. జిల్లా పోలీస్‌ల ఆధ్వర్యంలో పోలీసుల పనితీరును సూచించే విధంగా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతిక విశిష్టతను తెలియపరుడం, ఐటిసెల్ సందర్శించడం జరుగుతుందన్నారు. ఈ వేడుకల్లో ప్రజలు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

## వివాహానికి హాజరైన ఎమ్మెల్యే



*మహబూబాబాద్, జూన్3, ప్రభాతవార్త*

మున్సిపాలిటి పరిధిలోని 5వ వార్డు అనంతారంకు చెందిన బిఆర్ఎస్ యువ నాయకుడు గున్నమల్ల తిరుపతి వివాహానికి శనివారం ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ హాజరై నూతన దంపతులకు పట్టు వస్త్రాలు అందజేసి ఆశీర్వదించారు. ఆయన వెంట నాయకులు యాళ్ల మురళీధర్‌రెడ్డి, బుర్ర ప్రభాకర్, చింటు, జెన్న నవీన్, రాంబాబు, భరత్, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకాశంలో సింగరేణి బెలూన్

*సత్తుపల్లి, జూన్ 03, ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు 4వ రోజైన 5వ తేదీన సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున సంబరాలు చేయడానికి ఆ సంస్థ అధికారులు సన్నాహాలు చేశారు. దీనిలో భాగంగా సత్తుపల్లి జేవీఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో సింగరేణి సంబరాలు అందరినీ ఆకట్టుకునేలా ఉండేందుకు గాను సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శనివారం సంబరాలు నిర్వహిస్తున్న సందర్భంగా జీఎం రమేష్ బెలూన్ ఎగరవేశారు. అనంతరం జేవీఆర్ కళాశాల మైదానంలో సింగరేణి ఏర్పాట్లను పరిశీలించి అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జీఎం రమేష్ అధికారులను ఆదేశించారు. ఆకాశంలో బెలూన్ ఎగిరిన దృశ్యం పలువురిని ఆకట్టుంది. ఈ కార్యకరమంలో ఏరియా ఇంజనీర్ వై. రఘురామ్‌రెడ్డి, ఏజిఎం (పర్సనల్), ఎస్ఓ 2 జీఎం కోటిరెడ్డి, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, బూర వీరంధర్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న రైతు బంధు శకటం

*సత్తుపల్లి, జూన్ 03, ప్రభాతవార్త:*



రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు శనివారం రైతు దినోత్సవం సందదర్భంగా 30 అడుగుల ఎత్తులో రైతు బంధు, రైతు భీమా అంటూ పూలతో పెద్ద ఎత్తున బతుకమ్మను పేర్చి మున్సిపల్ ఛైర్మన్ కూసంపూడి మహేష్ ట్రాక్టర్‌తో ర్యాలీలో అగ్ర భాగాన వెళ్తుండగా పలువురిని ఈ రైతు బంధు శకటం ఆకట్టుంది. రైతు దినోత్సవం సందర్భంగా కొత్తూరు రైతు వేదిక నుంచి వందలాది ట్రాక్టర్‌తో రైతులు ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన రైతు బంధు, రైతు భీమా, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు తదితర పథకాలు కలిగినటువంటి ఫ్లెక్సీలతో ట్రాక్టర్లు ర్యాలీగా వయా సత్తుపల్లి పట్టణం గుండా కాకర్లపల్లి రైతు వేదిక వద్దకు చేరుకున్నాయి. ఈ చిత్ర పటాలపై సీఎం కేసీఆర్; మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ తాత మధు, రాజ్యసభ సభ్యులు డా. బండి పార్థసారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యల చిత్రాలుగల కట్ ఔట్‌లను ట్రాక్టర్లపై ఏర్పాటు చేసి రైతులు జై తెలంగాణ, జై జై తెలంగాణ, జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ రైతు వేదిక వద్దకు చే రుకున్నారు.

## మహాసభలను విజయవంతం చేయాలి




*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూన్3, ప్రభాతవార్త*

ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 5,6వ తేదీలలో ఖమ్మంలో జరిగే రాష్ట్ర మహాసభలను విజయవంతం చేయాలని పివైఎల్ జిల్లా కార్యదర్శి భట్టు చైతన్య అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఈ మహాసభలకు విప్లవ సినినటుడు, నిర్మాత, దర్శకుడు ఆర్ నారాయణమూర్తి హాజరవుతున్నారని యువకులు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో విజయ్, సుష్మత్, దిలీప్, చంటి తదితరులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## ఉరి వేసుకుని యువకుడు ఆత్మహత్య

*నేలకొండపల్లి, జూన్ 3 (ప్రభాతవార్త):*



పైనంపల్లి గ్రామంకు చెందిన కుక్కల గురుస్వామి (22) అనే యువకుడు శనివారం చెట్టుకు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు తెల్సింది. కొందరు వ్యక్తులు దూషించారనే కారణంతో మనస్తాపంకు గురైన సదరు యువకుడు ఈ ఘాతుకానికి పాల్పడి ఉంటాడని మృతుడి తండ్రి, బంధువులు నేలకొండపల్లి పోలీసులకు ఫిర్యాదు చేసారు.

## మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన




*పెనుబల్లి రూరల్, జూన్ 3, (ప్రభాతవార్త):*

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి శనివారం మండలంలోని టేకులపల్లి గ్రామంలో సంధ్యాల ప్రభాకర్ వివాహం ఇటీవల జరుగగా, నూతన వధూవరులను ఆశీర్వదించారు అలాగే పెను బల్లి గ్రామంలో వేముల కృష్ణారావు కుమార్తె వివాహం ఇటీవల జరగగా, నూతన వధూవరులను ఆశీర్వదించారు. అనంతరం మాజీ ఎంపీపీ, కాంగ్రెస్ సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరావు రోడ్డు ప్రమాదంలో గాయాలవగా, కారాయిగూడెంలోగల ఆయన నివాసా నికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, కొండూరు సుధాకర్, కీసర శ్రీనివాసరెడ్డి, అలుగోజు చిన్న స్వామి, రాజబోయిన కోటేశ్వరరావు, మల్లెల రాజా, యలమంచి రమేష్, కర్రి సధానందరావు, మాధవరెడ్డి పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలి

**- ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ**






*తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త*

ఎస్సీ వర్గీకరణ కోసం మరో పోరాటానికి మాదిగలు సిద్ధం కావాలని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందా కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. శనివారం రాత్రి మండల కేంద్రమైన తల్లాడ ఆర్‌బి గార్డెన్‌లో నిర్వహించిన మహాజన సోషలిస్ట్ పార్టీ, ఎంఆర్‌పిఎస్ ఉమ్మడి ఖమ్మం జిల్లా సన్నాహక సభలో ఆయన మాట్లాడుతూ మాదిగలను అణగదొక్కుతున్న ముఖ్యమంత్రి కేసీఆర్‌కు తగిన బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే నెలలో హైదరాబాద్‌లో జాతీయ మహాసభ ఏర్పాటు చేయటం జరుగుతుందన్నారు.ఎస్సీ వర్గీకరణ లక్ష్యంతో పాటు రానున్న ఎన్నికల్లో మహాజన సోషలిస్ట్ పార్టీ బలోపేతంపై నిర్మాణాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం 1200 మంది అమరులైతే వీరిలో కేసీఆర్ కులానికి చెందిన ఒక్కరు కూడా లేరన్నారు. ఉద్యమపరంగా ఎంఆర్‌పిఎస్ బలంగా ఉన్నప్పటికీ రాజకీయంగా డబ్బు, పలుకుబడితో మంత్రివర్గంలో వేరే వాళ్ళు ఉంటూ వర్గీకరణను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఏపూరి వెంకటేశ్వర్‌రావు మాదిగ, మారాబత్తుల సునీల్ మాదిగ, కొలికపోగు వెంకటేశ్వర్‌రావు, అశోక్, ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు పాల్గొన్నారు.




## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

### -ఆకట్టుకున్న రైతులు, అధికారుల ర్యాలీ

భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం భద్రాచలం వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ శాఖ తరపున రైతు దినోత్సవం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ విగ్రహం నుండి మార్కెట్ యార్డు వరకు ఎడ్లబండ్లు, ట్రాక్టర్లపై అదేవిధంగా కోలాటంతో రైతులు, అధికారులు ర్యాలీగా రావడం జరిగింది. యార్డ్‌కు చేరుకున్న అనంతరం జాతీయగీతం జన గణ మణతో కార్యక్రమం ప్రారంభించారు. భద్రాచలం రైతు అమరవాది పురుషోత్తం ప్రభుత్వం పంపించిన మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ సందేశంను చదివి వినిపించారు. అదేవిధంగా భద్రాచలం వ్యవసాయ విస్తరణ అధికారి భద్రాచలం మండల వ్యవసాయ ప్రగతి నివేదికను చదివి వివరించడం జరిగింది. రైతు బంధు, రైతుభీమా లబ్ధిదారులు పథకాల గురించి తమ అనుభవాలు, వారు ఈ పథకాల ద్వారా ఏ విధంగా లబ్ధిపొందారో వివరించారు. అదేవిధంగా ఉత్తమ రైతులకు అవార్డుల ప్రధానం, చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలలో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు కోఆర్డినేటర్ దారపునేని సుబ్బయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ నాగలక్ష్మి, ఎంఆర్ఓ, మండల వ్యవసాయ అధికారి అనిల్‌కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారి శిల్ప, డ్వాక్రా సంఘాల మహిళలు, రైతులు దారపునేని రాంబాబు, చందా నారాయణరెడ్డి, కొండవీటి మోహన్‌రావు, ఇతర రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అంనతరం అందికి భోజనాలు ఏర్పాటు చేశారు.



## ఉత్సాహంగా ఉత్సవాల్లో రైతులు

### -దుమ్ముగూడెంలో తెలంగాణ దశాబ్ధి ఉత్సవాల్లో భారీగా పాల్గొన్న రైతులు
### -పలు గ్రామాలలో ర్యాలీగా రైతు వేదిక వద్దకు చేరుకున్న రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

తెలంగాణ రాష్ట్ర దశాబ్ధి ఉత్సవాల్లో భాగంగా శనివారం ఉత్సవాల రెండవ రోజు దుమ్ముగూడెం మండలంలో అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. మండలంలో ఉన్న రైతువేదికల వద్దకు ఊరేగింపుగా చేరుకుని ఉత్సవాలు జరుపుకున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత రైతులకు ఎంతో మేలు



జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం రైతు బంధు, రైతు భీమా పథకాల రైతుల అభివృద్ధికి తోడ్పడిందని ఎంపీపీ రేసులక్ష్మీ ఈ సందర్భంగా అన్నారు. మండలంలోని వివిద క్లస్టర్‌ల నుండి భారీ స్థాయిలో రైతాంగం ట్రాక్టర్‌లపై ఎడ్ల బండ్లపై రైతు వేదికల వద్దకు చేరుకుని ఉత్సవాల్లో పాల్గొన్నారు. పెద్దనల్లబెల్లి రైతు వేదిక వద్ద 2018వ సంవత్సరంలో మొట్టమొదటిసారిగా రైతు భీమా పథకం ద్వారా రూ.5లక్షల నగదును ప్రభుత్వంచే అందుకున్న మహిళ రైతు మాట్లాడుతూ ..తన భర్త అకాల మృతిచెందితే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అందించిన రూ.5లక్షల రైతు భీమా పథకంతో తన కుటుంబం సంతోషంగా ఉందని, ఆర్థికంగా కుటుంబం ఎదుగుదలకు రైతు భీమా ఎంతో ఉవయోగవడిందని సంతోషంతో తెలిపింది. తన కుమార్తె వివాహం కూడా రైతు భీమా పథకం ద్వారా వచ్చిన డబ్బులతో జరిపించామని, ఈ సందర్భంగా రైతు వేదిక వద్ద మాట్లాడింది. దుమ్ముగూడెం మండలంలో ఉన్న 5 రైతు వేదికల వద్ద భోజన ఏర్పాట్లను అధికారులు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఏడీఏ బీ.సుధాకర్, దుమ్ముగూడెం తహసిల్దార్ మణిధర్, సీ.ఐ దోమల రమేష్, ఎంపీడీవో జీ.ముత్యాలరావు, ఏవో నవీన్‌కుమార్, పలువురు స్పెషల్ ఆఫీసర్‌లు, వివిధ శాఖల అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు నూరు శాతం హాజరయ్యేలా బాధ్యత తీసుకోవాలి

### -ఐటిడిఏ పీవో గౌతమ్‌పోట్రు

భద్రాచలం ప్రభాతవార్త:

గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నడపబడుతున్న ఆశ్రమ పాఠశాలలో పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి గిరిజన విద్యార్థులు 100% హాజరయ్యేలా సంబంధిత ఏటీడీఓలు, హెచ్‌ఎంలతో కలిసి ప్రత్యేక బాధ్యత తీసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రూ సబంధిత అధికారులకు ఆదేశించారు. శనివారం ఐటిడిఏ కాన్ఫరెన్స్ హాల్లో ఏసీఎంఓలు, ఏటిడిఓలతో పాఠశాలలు ప్రారంభం నాటికి చేపట్టవలసిన కార్యాచరణలపై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఆశ్రమ పాఠశాలలో విద్యార్థులు ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు అందరూ హాజరయ్యేలా చూడాలని, ప్రతి తరగతి గదిలో బాలికలు 45 మంది, బాలురు 50 మంది తప్పనిసరిగా ఉండేటట్లు సంబంధిత హెచ్‌ఎంలు ప్రత్యక శ్రద్ధ తీసుకోవాలని అన్నారు. పదో



తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు 6 సెంటర్లలో అడ్వాన్స్ సప్లమెంటరీ కోచింగ్ ఇస్తున్నందున పిల్లలందరూ తప్పనిసరిగా పాస్ అయ్యే విధంగా సంబంధిత హెచ్‌ఎంలు, సబ్జెక్టు టీచర్లు బాధ్యత తీసుకోవాలని, ఏటిడిఓలు వారి పరిధిలోని పాఠశాలలను తప్పనిసరిగా పర్యవేక్షణ చేస్తూ ఉండాలని అన్నారు. పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి విద్యార్థులకు టెక్స్‌బుక్స్, నోట్ బుక్స్, యూనిఫామ్స్, కాస్మోటిక్ మెటిరియల్స్, మెనూ ప్రకారం ఆహారం అందించడానికి కావలసిన మెటీరియల్స్ సంబంధిత ఆహార వస్తువులు సరఫరా చేయాలని అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అన్ని గ్రామాలలో పర్యటించి సర్పంచ్‌తో సహా పిల్లలు యొక్క తల్లిదండ్రులను సంప్రదించి, గ్రామసభ ఏర్పాటు చేసి ఆరు సంవత్సరాల ఉన్న బాల, బాలికలను గుర్తించి పాఠశాలల్లో చేర్పించే విధంగా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఈనెల 12 నుంచి 22వ తేదీ వరకు గిరిజన విద్యాలయలలో గిరిజన సంబరాల కార్యక్రమం పిల్లల యొక్క తల్లిదండ్రులతో కలిసి నిర్వహించి విజయవంతం అయ్యేలా చూడాలని, ఈ సంబరాలు ఏటిడిఓలు, హెచ్‌ఎంలు, హెచ్‌డబ్ల్యూఓలు, సబ్జెక్ట్ టీచర్లు మన ఇంటి పండుగల భావించి విజయవంతం చేయడానికి కంకణం కట్టుకోవాలని ఆయన అన్నారు. ఏపీఓ జనరల్, ఇన్చార్జి ఆర్‌సిఓ గురుకులం, డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్, ఏసిఎంఓలు రమణయ్య, రాములు, పాల్గొన్నారు.

## పాఠశాలలు, వసతిగృహాలు శుభ్రం చేయించి సౌకర్యాలు కల్పించాలి

### -ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్

భద్రాచలం ప్రభాతవార్త:

ఈనెలలో వేసవి సెలవులు ముగిసిపోయి 12వ తేదీ నుండి పాఠశాలలు పున ప్రారంభమవుతున్నందున ఆశ్రమ పాఠశాలలు, వసతి గృహాలు, పోస్ట్ మెట్రిక్ వసతి గృహాలు అన్నియు శుభ్రం చేయించి అన్ని సౌకార్యాలు కల్పించాలని ఇన్చార్జి డిడి ట్రైబల్ వెల్ఫేర్ అధికారి డేవిడ్ రాజ్ సంబంధిత ఏటిడిఓలకు ఆదేశించారు. శనివారం ఐటిడిఏ సమావేశ మందిరంలో ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ తానాజితో కలిసి గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలో కల్పించవలసిన వసతి సౌకర్యాల గురించి సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దాదాపు రెండు నెలల నుండి వేసవి సెలవలు కారణంగా పాఠశాలలు మూతపడినందున, పాఠశాల ఆవరణలో, తరగతి గదులలో అపరిశుభ్రంగా ఉండవచ్చునని, పాఠశాలలు తెరిచే ముందు అన్ని పాఠశాలలో శుభ్రంగా ఉండేలా చూడవలసిన బాధ్యత హెచ్‌ఎంలపై ఉందని, అందుకు ఏటిడిఓలు వారి పరిధిలోని పాఠశాలల హెచ్‌ఎంలకు ప్రత్యేక



ఆదేశాలు జారీ చేస్తూ పాఠశాలలన్నీ శుభ్రంగా చేయించాలని, ముఖ్యంగా శానిటేషన్, టాయిలెటస్, బాత్రూమ్స్, డ్రైనేజిలు శుభ్రంగా ఉండాలని, త్రాగునీరు, కరెంటు, ఫ్యాన్లు, ట్యూబ్‌లైట్లు, ఇంవేటర్లు, ఆర్వో ప్లాంట్లు మంచిగా ఉన్నవిలేనివి చూసుకోని ఏమైనా మైనర్ రిపేర్లు ఉంటే సంబంధిత హెచ్‌ఎం బాధ్యత తీసుకొని చేయించాలని, మేజర్ రిపేర్లు ఏమైనా ఉంటే సంబంధిత ఏఈ, డిఈలను సంప్రదించి వాటికి సంబంధించిన ప్రతిపాదనలు అందించి పీఓ దృష్టికి తీసుకొని రావాలని అన్నారు. విద్యార్థులకు ఏమాత్రం అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు అన్ని సమకూర్చాలని, పిల్లల యొక్క మానసిక స్థితిగతులను గమనించి సంబంధిత హెచ్‌ఎంలు వారికి వైద్య పరీక్షలు చేయించి పాఠశాలల్లో చేర్పించుకోవాలని అన్నారు. సంబంధిత ఏటీడీఓలు వారి పరిధిలోని పాఠశాలలకు ఏఈ, డిఈలను తీసుకుని పోయి ఏఏ పాఠశాలల్లో మైనర్ రిపేర్లు ఉన్నాయో చూసి రిపేర్లు చేయించాలని, మేజర్ రిపేర్లు ఏమైనా ఉంటే సంబంధిత హెచ్‌ఎం ద్వారా ప్రతిపాదనలు తయారు చేయించి వెంటనే ఐటిడిఏ కార్యాలయానికి సమర్పించాలని అన్నారు. ఈనెల 12 నుండి గిరిజన విద్యాలయాల్లో గిరిజన సంబరాలు కార్యక్రమాలు నడుస్తున్నందున సంబంధిత డిఈలు, ఏఈలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం అవ్వడానికి తమ వంతు కృషి చేయాలని, ఈనెల 17వ తారీఖు నాడు జరిగే గిరిజన ఉత్సవాల్లో కూడా పాల్గొనాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏసి, ఏంఓలు రమణయ్య, రాములు, ఏటిడిఓలు, నర్సింగరావు, చంద్రమోహన్, రూపాదేవి, తిరుమలరావు, జిసిడిఓ అలివేలు, మంగతాయారు, పాల్వంచ డిఈ రాములు, రామిరెడ్డి, ప్రసాద్, ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు కర్షక పక్షపాతి సీఎం కెసిఆర్

## -రైతులతో ఎడ్లబండ్లతో ర్యాలీ సహపంక్తిభోజనాలు

*మధిర,జూన్3(ప్రభాతవార్త*





తెలంగాణ రాష్ట్రంలో బంగారుతెలంగాణ నిర్మాణమే లక్ష్యంగా రైతుల,కర్షకుల పక్షపాతిగా సిఎం కెసిఆర్ పాలన సాగిస్తున్నారని రాష్ట్రవిత్తనాభివృద్ధిసంస్థ చైర్మన్ కొండబాలకోటేశ్వరరావు, జిల్లాపరిషత్‌చైర్మన్ లింగాలకమల్‌రాజ్ పేర్కొన్నారు. రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో బాగంగా శనివారం మధిర పట్టణంలో నిర్వహించిన రైతుదినోత్సవంను పురష్కరించుకుని పట్టణంలో ఎడ్లబండ్లతో ర్యాలీని నిర్వహించి స్థానిక రైతువేదిక వద్ద రైతులతో కలిసి సహపంక్తిభోజనం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడిన తరువాత రైతులసంక్షేమానికి ప్రభుత్వం అనేక పథకాలను అ వ ం ల ం చే ని ం ద ‍న్నా ం ‍ ం . రైతుబంధు,రైతుబీమా,పంటల కోనుగోలుకేంద్రాల ఏర్పాటు, రైతులకు అవసరమైన విత్తనాలు,ఎరువులను అందుబాటులో ఉంచడం,రైతురుణమాఫీ,పంటనష్టపరిహారం వంటి కార్యక్రమాలతో రైతులకు ప్రభుత్వం బాసటగా నిలుస్తోన్నదన్నారు. రైతుల సంక్షేమం కోసం పాటుపడుతున్న ఈప్రభుత్వానికి ఇక అన్నదాతల మద్దతు ఉండాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో మున్సిపల్‌చైర్‌పర్సన్ మొండితోకలత జయాకర్,సొసైటిచైర్మన్ బిక్కిప్రసాద్, బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, రైతుసంఘాల నాయకులు,బిఆర్ఎస్ అనుబంధ సంఘాలకు చెందిన నాయకులు,కౌన్సిలర్‌లు పాల్గొన్నారు.

**కానరాని రైతులు- ఇసుకబండ్లతో ర్యాలీ :**

కాగా ఈకార్యక్రమంలో బాగంగా నిర్వహించిన ఎడ్లబండ్లర్యాలీలో రైతులు కనిపించకపోగా, ర్యాలీకి వాడిన బండ్లు కూడా మధిర పట్టణశివారులోని వైరా ఎరునుండి ఇసుకను తరలించుకుని జీవనం సాగించే వారివే కావడం, పలు ట్రాక్టర్లు కూడా ఇదే కార్యకలాపాలకు వాడేవిగా ఉండడం తో రాజకీయపార్టీల నాయకులు విమర్శలు చేయడం కనిపించింది. రైతువేదికవద్ద కూడా రైతుల కంటే ఎప్పటిలాగే బిఆర్ఎస్ నాయకులే ఎక్కువగా ఉండడం కూడా విమర్శల్లో బాగంగా మారింది.ప్రభుత్వఏలక్ష్యం ఆశయంతో రాజకీయాలకు అతీతంగా వేడుకలను నిర్వహించాలని ఆదేశించిందో ఇందుకు బిన్నంగా రైతు వేదికల్లో నిర్వహించిన ఈకార్యక్రమాల్లో పలు గ్రామాలలో రైతులను సమీకరించడం కంటే నాయకుల హడావుడే కనిపించిందన్న ఇదే వాదన ను పలువురు వెల్లడించడం గమనార్హం.




## రైతును రారాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యం:నామా



*చింతకాని, జూన్ 3, ప్రభాతవార్త :*

రైతును రారాజును చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఖమ్మం పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు శనివారం తెలిపారు. మండలంలోని దశాబ్ది వారోత్సవాల్లో భాగంగా 6క్లస్టర్లలో ఉన్నటువంటి రైతు వేదికలలో నిర్వహించిన రైఉత సంబురాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ..దేశంలో ఏ రాష్ట్రంలో చేయనటువంటి రైతు సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. రైతు నేరుగా అభివృద్ధి చెందాలంటే కావాల్సినటువంటి రైతు స్కీంలను అమలు చేసిన ఘనత కేసీఆర్‌దే అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రైతుబంధు పథకానికి శ్రీకారం చుట్టి యావత్ రాష్ట్రమంతా అమలు చేయడం జరిగిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని రైతు ప్రభుత్వంగా గుర్తించడం జరిగిందని ఆయన అన్నారు. దశాబ్ది వారోత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగులవంచ, చింతకాని సొసైటీ చైర్మన్లు నల్లమోతు శేషగిరి, కొండపల్లి శేఖర్‌రెడ్డి, ఖమ్మం ఏఎంసీ డైరెక్టర్ వంకాయలపాటి లచ్చయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెండ్యాల పుల్లయ్య, జడ్పీటీసీ సభ్యులు తిరుపతి కిషోర్, ఎంపీడీవో తేలూరి శ్రీనివాసరావు, తహశీల్దార్ మాలోతి మంగీలాల్, ఆయా గ్రామాల రైతు సమన్వయ సమితి కన్వీనర్‌లు, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు సమస్యలను గాలికి వదిలేసి సంబురాలు జరుపుకోవడం విడ్డూరంగా ఉంది

### -జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ

*బోనకల్, ప్రభాతవార్త :*



రాష్ట్రంలో రైతు సమస్యలను గాలికి వదిలేసి బీఆర్ఎస్ ప్రభుత్వం దశాబ్ధ ఉత్సవాలు పేరిట రైతు దినోత్సవం జరుపుకోవడం విడ్డూరంగా ఉందని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ మండిపడ్డారు. మండల పరిధిలోని రామారాపురం గ్రామంలో మండల కాంగ్రెస్, గ్రామశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోస్ట్ కార్డ్ ఉద్యమానికి ముఖ్యఅతిధిగా పాల్గొన్న ఆయన టీఆర్ఎస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 2018లో అధికారంలోకి రావడం కోసం అమలు కానీ హామీలను మేనిఫెస్టోలో చేర్చి అందులో ముఖ్యంగా ఏకకాలంలో రైతు రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి నేటి వరకు కూడా రుణమాఫీ చేసిన దాఖలాలు ఎక్కడా లేవని ఎద్దేవా చేశారు. రైతు తీసుకున్న రుణంతో పాటు దానికి అదనపు వడ్డీతో కలిపి సుమారు లక్షల్లో అప్పు రైతు పేరిట ఉందని, వారు వ్యవసాయం పనులు నిమిత్తం మళ్ళీ రుణం తీసుకున్న అవకాశం గత ఐదారు సంవత్సరాలుగా కేసిఆర్ లేకుండా చేశారని అన్నారు. ప్రతి రైతు తాము తీసుకున్న బ్యాంకు పేరు తీసుకున్న రుణంతో పాటు వడ్డీ మొత్తం కలిపి ఈ పోస్టు కార్డుపై రాసి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు పంపించాలని రైతులకు తెలియజేశారు. గత రెండు నెలల మండల కేంద్రంలో పంట నష్టం పరిశీలించేందుకు వచ్చిన కేసిఆర్ ప్రకటించిన రూ.10వేలు ఇంతవరకు కూడా జమ కాలేదని వాటిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఎన్నికల మేనిఫెస్టోలో ఏకకాలంలో రుణమాఫీ, రైతులకు ఉచిత కరెంటు ఇస్తామని ప్రకటించిన హామీ ప్రకారం హామీలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకి ఉందని ఆయన గుర్తు చేశారు. దశాబ్ధ కాలంగా రైతులకు పోరాడి సాధించుకున్న తెలంగాణలో మిగిలింది ఆత్మహత్యలు, కన్నీళ్ళు తప్ప మరొకటి లేదని ఇప్పటికైనా తెలంగాణ ప్రజలు రైతులకు అన్ని విధాలుగా అండగా ఉండి ఆదుకునే రైతు ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకువచ్చే విధంగా కాంగ్రెస్ పార్టీని ఆదరించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మోక్కా శేఖర్‌గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కలకోట సొసైటీ చైర్మన్ కర్నాటి రామకోటేశ్వరరావు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు నల్లమోతు సత్యనారాయణ, కో.ఆప్షన్ సభ్యులు షేక్ జమాలుద్దీన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు వట్టికుంట రామకృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు బద్రీనాథ్, గ్రామ రైతులు, ప్రజలు పాల్గొన్నారు.

## పువాళ్ళకు ఘనసన్మానం



*బోనకల్, ప్రభాతవార్త :*

ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా నూతనంగా ఎన్నికైన పువాళ్ళ దుర్గాప్రసాద్‌ను బోనకల్ మండల కాంగ్రెస్ కమిటీ నాయకులు శనివారం ఘనంగా శాలువాలతో సత్కరించారు. రామాపురం గ్రామంలో పర్యటనకు విచ్చేసిన పువ్వాళ్ల దుర్గాప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్‌కుమార్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాలి దుర్గారావు, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు భద్రునాయక్, కలకోట సొసైటీ అధ్యక్షుడు కర్నాటి రామకోటేశ్వరరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు మరుపల్లి ప్రేమ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవం

*ముదిగొండ, జూన్ 3, ప్రభాతవార్త :*





తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం ముదిగొండ మండలంలోని 7 రైతు వేదికలలో రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. అన్ని రైతు వేదికలకు రైతులందరూ ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, భైకు ర్యాలీతో రైతు వేదికలకు ఊరేగింపుగా చేరుకొని రైతు దినోత్సవాన్ని విజయవంతం చేశారు. బాణాపురం గ్రామంలోని రైతు వేదికలో ఏ లక్ష్మారామ, ఉపసర్పంచ్ చింతకాయల రామారావు, ఎంపీటీసీ పచ్చ రమాదేవి, ఆత్మ కమిటీ డైర్టెర్ పచ్చ సీతారామయ్య, ఉన్నాం పూర్ణచంద్రరావు, పెద్ద మండవ ఉప సర్పంచ్ బాబు, రాజుల కోటయ్యలు పాల్గొని వ్యవసాయం గురించి రైతులకు పలు సలహాలు, సూచనలు చేశారు. అనంతరం వివిధ గ్రామాల రైతులు తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాలలో రైతులకు పెద్దపీట వేయడం చాలా సంతోషంగా ఉందని రైతు వేదికలలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండలంలోని మండల అధకిఆరులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆర్డీవో రవీందర్ తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జరుగుతున్నటువంటి రైతు దినోత్సవాలను పరిశీలించుటకు ముదిగొండ మండలంలోని 3రైతు వేదికలను వనంవారి కృష్ణాపురం, చిరుమర్రి, బాణాపురం రైతు వేదికలను సందర్శించి పలు సూచనలు చేశారు.

## బడిబాటను విజయవంతం చేయాలి

*కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:*



బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తద్వారా ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చిందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని

ఎంఇవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు కోరారు.బడి ఈడు కల్గిన బాల, బాలికలనందరిని బడిలో చర్పించాలని,బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని బడిబాట కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కామేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం.ఉమాశంకర్ అన్నారు.ఈ మేరకు కామేపల్లి ఉన్నత పాఠశాల ఉఉపాధ్యాయులు శనివారం కామేపల్లిలో విద్యార్థుల తల్లిదండ్రులను కలిసి బడి ఈడు పిల్లలందరిని తప్పక బడిలో చేర్పించాలని కోరారు.విద్య ద్వారానే అభివృద్ధి సాధ్యమని చైతన్య పరిచారు.తల్లిదండ్రులు తమ పిల్లలను బడిలో చేర్పించేందుకు చొరవ చూపాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, సిఆర్‌పి మోహన్ తదితరులు పాల్గొన్నారు.




## ఒడిశా ట్రైన్ యాక్సిడెంట్ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసింంతి

**- ఎడవల్లి**

*కొత్తగూడెం టౌన్, జూన్ 3 - ప్రభాతవార్త:*



ఒడిశా రైల్వే యాక్సిడెంట్ తీవ్ర దిగ్భ్రాంతిని గురి చేసిందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. కేంద్ర రైల్వే శాఖా మంత్రి జరిగిన ప్రమాదానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు వెంటనే రూ.50 లక్షలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఒడిశా ట్రైన్ యాక్సిడెంట్ తీవ్ర దిగ్భ్రాంతికి గురి చేసిందని, సుమారు 250 మంది పైగా చనిపోవడం 200 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారని, నైతిక బాధ్యత కేంద్ర రైల్వే శాఖామంత్రి, కేంద్రం బాధ్యత వహించాలని అన్నారు. మృతుల కుటుంబాలకు తక్షణం కేంద్రం ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని అన్నారు.

## రైతు సదస్సులకు భారీ స్పందన

*పాల్వంచ, జూన్ 3 - ప్రభాతవార్త:*




తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవాల్లో భాగంగా శనివారం జరిగిన రైతు సదస్సులు సక్సెస్ అయ్యాయని, రైతులు భారీ సంఖ్యలో హాజరయ్యారని వారి నుంచి విశేష స్పందన లభించిందని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. పాల్వంచ మండలంలోని జగన్నాథపురం, పాండురంగాపురం, పుల్లాయిగూడెం, ఉల్వనూరు బంజర రైతు వేదికల్లో పండుగ వాతావరణంలో సదస్సులు నిర్వహించారని, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారన్నారు. సొసైటీ పాలకవర్గం సభ్యులు, రెవెన్యూ, సహకార శాఖ, మండల ప్రజా పరిషత్, వ్యవసాయశాఖ అధికారులు సదస్సులు విజయవంతం కావడానికి కృషి చేశారని, వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కోలాట నృత్యాలు, డప్పు వాయిద్యాలు, ఎడ్ల బండి ట్రాక్టర్ల అలంకరణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయన్నారు.

## సర్పంచ్‌ను అవమానించిన కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

**-టిడిపి మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శుక్రవారం పర్ణశాల గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జెండా ఆవిష్కరణలో స్థానిక సర్పంచ్‌తో నిర్వహించకుండా అవమానపరిచిన పంచాయతీ కార్యదర్శి జీ.ప్రసాదరెడ్డిపై అధికారులు చర్యలు తీసుకోవాలని టీడీపీ దుమ్ముగూడెం మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు డిమాండ్ చేశారు. పర్ణశాల గ్రామపంచాయతీ సర్పంచ్, ఉపసర్పంచ్ అన్ని కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటారని, అట్టి వారితో జెండా ఆవిష్కరణ నిర్వహించకుండా నిబంధనలు పాటించకుండా అవమాన పరచడం బాధాకరమని ఆయన అన్నారు.

# దశాబ్ది ఉత్సాహం ఘనంగా నిర్వహించిన ఎమ్మెల్యే హరిప్రియ

*ఇల్లెందు రూరల్, జూన్ 3 - ప్రభాతవార్త:*

ఇల్లెందు మండలంలోని సుదిమళ్ల గ్రామ పంచాయతీలో ఉన్నటువంటి రైతు వేదికలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియా నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రం అవతరించినటువంటి వేళ విశేషం అందరికీ శుభాప్రదయాన్ని చేకూర్చింది. రాష్ట్రంలో ఉన్నటువంటి రైతాంగం ఆ రోజుల్లో వెనుకబడినటువంటి రైతాంగం ఈ రోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినటువంటి సందర్భంలో సీఎం కేసీఆర్ రైతు కుటుంబాలకు ఎంతో ప్రయోజనకరమైన సదుపాయాలను సమకూర్చారన్నారు. రైతుల్లో ఆనందకరమైన రోజుల్ని చూడాలంటే ప్రతీ పల్లెల్లో గ్రామాల్లో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తేనే వ్యవసాయ కుటుంబాలు సుఖసంతోషాలతో కనపడతాయని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినటువంటి నాటి నుంచి నేంచి వరకు ఎన్నో పథకాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం




ఏర్పటు చేసిందని, రైతులకు ప్రత్యేకంగా రైతుబీమా, రైతు భరోసా రైతుబందు అనేకమైన పథకాలను చేకూర్చిందని, మన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అని చెప్పవచ్చు తెలంగాణ ప్రభుత్వంలో ప్రతీ రైతు కుటుంబం సుఖసంతోషాలతో విరజిల్లాలంటే వ్యవసాయం చేసుకోవడానికి కావాల్సినటువంటి సదుపాయాలు సక్రమంగా సమకూర్చి ఉండేలా తెలంగాణ ప్రభుత్వం రైతు కుటుంబానికి 24 గంటలు కరెంట్‌ను అందజేయడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్, రైతుబందు సమన్వయ కమిటీ మెంబర్ పులిగండ్ల మాధవరావు, తహసీల్దార్ కృష్ణవేణి, ఏడీప వాసవీ రాణి, ఏవో సతీష్, ఏఈవో శృతి, ఎంపీపీ నాగరత్నం, సర్పంచ్ పద్మ, జెడ్పీటీసీ ఉమాదేవిలు పాల్గొన్నారు.

# ఏం ఓరగబెట్టారని రైతు సంబురాలు

**- రైతుల సమస్యలు పరిష్కరించడంలో పాలకులు పూర్తిగా విఫలం**

**- ధరణి పోర్టల్ రద్దు చేయాలి**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*సుజాతనగర్, జూన్ 3 - ప్రభాతవార్త:*

రైతులకు ప్రభుత్వం ఏం ఒరగబెట్టిందని రైతు సంబురాలు నిర్వహిస్తున్నారని, రైతు సంబురాల మీద ఉన్న శ్రద్ధ పట్టాల పంపిణీలో లేదని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ విమర్శించారు. శనివారం పార్టీ శ్రేణులతో కలిసి మండల పరిధిలోని సర్వారం గ్రామ పంచాయతీలో గేట్ బాలుతండా, సర్పంచ్ తండాలో పర్యటించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న రైతులందరికీ ఉచితంగా ఎరువులు విత్తనాలు సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగా



రైతులందరికీ రుణ మాఫీ చేసి ప్రభుత్వ బ్యాంకుల ద్వారా కొత్త రుణాలను తక్షణమే అందించాలని అన్నారు. గతంలో రైతులు చేసిన అప్పుల మీద వడీనడలు చెల్లించాలని బ్యాంకు సిబ్బంది వేదిస్తున్నారని, ఇది అనైతికమని అన్నారు. రైతులకు గుదిబండగా మారిన ధరణి పోర్టల్‌ను రద్దు చేయాలని, ధరణి పోర్టల్‌లో అనుభవదారుడు కాలం లేకపోవడంతో భూములు కొనుక్కున్న వారు నానా ఇబ్బందులు గురవుతున్నారని, తక్షణమే పోర్టల్‌ను రద్దు చేయాలని అన్నారు. గందం మల్లికార్జున్ రావు, పాయం శారద, భీముడు, కస్నా, భీక్కులాల్, రాహుల్, దేవీ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం కేసీఆర్ రైతుల పాలిట ఆపద్బాంధవుడు

**- రైతు లేనిదే దేశం లేదు... సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి**

**- సుజాతనగర్ మండలంలో రైతు దినోత్సవం**

**- పాల్గొన్న ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు**



*సుజాతనగర్, జూన్ 3 - ప్రభాతవార్త:*

సీఎం కేసీఆర్ రైతుల పాలిట ఆపద్బాంధవుడని, రైతు లేనిదే దేశం లేదని, సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. మండలంలోని సుజాతనగర్ రైతు వేదికలో జరిగిన రైతు దినోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... అత్యధిక వరి పండిస్తున్న రాష్ట్రాల్లో దేశంలో తెలంగాణ రాష్ట్రం మూడో స్థానంలో ఉందని, ఈ ఖ్యాతీ సీఎం కేసీఆర్‌కే చెందుతుందని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు వంటి పథకాలు ఇస్తూ సీఎం కేసీఆర్ రైతులను ప్రోత్సహిస్తున్నారని అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా రైతులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. కలెక్టర్ అనుదీప్‌తో కలిసి సంబురాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, ఎంపీపీ భూక్యా సోనా, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, సొసైటీ చైర్మన్ మండె వీరహన్మంతరావు, తహసీల్దార్ సునీల్‌రెడ్డి, ఏడీ కరుణశ్రీ, ఎంపీటీసీలు బత్తుల మానస, పెద్దమళ్ల శోభారాణి, మూడ్ గణేష్, కో ఆప్షన్ మెంబర్ మీరాబి తదితరులు పాల్గొన్నారు.



# దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా రైతు దినోత్సవం

*చంద్రుగొండ, జూన్ 3 - ప్రభాతవార్త:*

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవం వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. చంద్రుగొండ, రావికంపాడు, గానుగపాడు గ్రామాల్లో రైతు వేదికల్లో ఆయా క్లష్టర్‌లో ఉన్న గ్రామాల ఆధ్వర్యంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఆధ్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు ఫ్లెక్సీలతో ర్యాలీ నిర్వహించారు. ముందుగా జనగణమన పాటతో ప్రారంభించారు. తెలంగాణ కోసం అమరులైన వారి ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించి కార్యక్రమాలు ప్రారంభించారు. దశాబ్ద ఉత్సవాల్లో భాగంగా రైతు దినోత్సవం సందర్భంగా 2014 నుంచి 2023 వరకు రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు వాటి వీధి విధానాలు. గతంలో రైతు పరిస్థితి ఎలా ఉండేది ప్రస్తుత రైతు పరిస్థితిపై సంబంధిత వ్యవసాయశాఖ అధికారులతో చదివి రైతులతో అర్ధమయ్యేలా వివరించారు. అందులోనే కొన్ని సంక్షేమ పథకాలు రైతుకు 24 గంటలు ఉచిత కరెంట్ మిషన్ కాకతీయ ద్వారా రైతులకు నీటి సౌకర్యం రైతు బీమా, రైతుబంధు సబ్సిడీ ద్వారా విత్తనాలు, ఎరువులు, యంత్ర విడిభాగాలు, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర దళారుల దగాలో రైతులు పడకుండా ప్రభుత్వమే రైతులు పండించిన పంట కొని రైతులను అన్ని విధాలుగా ఆదుకొని రైతులు బంగారు తెలంగాణ సాధించుకున్నామని అనుకునే విధంగా రైతే రాజ్యం అనే విధంగా రైతు ముఖంలో ఆనందం చూస్తున్న



సమయంలో పదో వసంతం అడుగుపెట్టబోతున్న దశాబ్ద ఉత్సవాల్లో రైతులందరూ రైతు దినోత్సవం జరుపుకోవడం ఎంతో ఆనందంగా ఉందని కేసీఆర్‌ని ప్రజా ప్రతినిధులు కొనియాడారు.

**- విచిత్రం ఏమిటంటే...**

ప్రతిపక్షంలో ఉన్న జెడ్పీటీసీ వెంకట్‌రెడ్డి సైతం ఒకపట్టి తెలంగాణ కాదు తెలంగాణ వచ్చిన తర్వాత మన బతుకులు మారాయని, మన పరిపాలన మనమే పరిపాలించుకోవడం మంచిదంటూ సీఎం కేసీఆర్‌ని కొనియాడారు. మండలంలో కొన్ని సమస్యలున్న ఉన్నాయని, వాటిని అధికారుల దృష్టికి తీసుకోవడం మన ప్రజా ప్రతినిధుల తప్పే తప్ప అది ప్రభుత్వం తప్పు కాదంటూ తెలిపారు. ఒకటికి రెండు సార్లు అధికారుల ధృష్టికి తీసుకెళేనత సమస్యను పరిష్కరించుకోవాలంటూ సభావేదికపై తెలుపుతూ కేసీఆర్ పాలన బాగుందంటూ కితాబిచ్చారు. సభ వేదికపై అధికార పార్టీ నాయకులు అధికారులు ఆదర్శ రైతులకు శాలువలతో ఘనంగా సన్మానించారు. అంనతరం శాఖల వారీగా ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో దశాబ్ద ఉత్సవాల్లో పాల్గొన్న అందరికీ చక్కటి పసందైన విందు భోజనం ఏర్పాటు చేసినారు. సభా బేదిక ఫోటోగ్రఫీ మొదలైనవి కార్యక్రమాలు వ్యవసాయ శాఖ అధికారులు ఏర్పాటు చేశారు. రైతు దినోత్సవ వేడుకల కార్యక్రమాల్లో ఒక గానుగపాడులో లోని ప్రోటోకాల్ పాటించలేదంటూ గానుగపాడు సొసైటీ చైర్మన్ సభా వేదిక నుంచి వెళ్లిపోయారు. ఇదే విషయం సంబంధిత అధికారిని వివరణ కోరగా.. మాపై అధికారులు తెలిపిన విధంగానే స్టేజీ మీదికి పిలవడం జరిగిందంటూ తెలిపారు. కొత్తగా వచ్చిన ఎంపీడీవో రేవతి చంగ్రుబండకు ఆరనగనైజర్‌గా విదులు నిర్వహించి చక్కగా కార్యక్రమాలు విజయవంతంగా చేపట్టినారు. మండలంలో జరుగుతున్న రైతు దినోత్సవ వేడుకల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా జూలూరుపాడు సీఐ వసంత్‌కుమార్ స్థానిక ఎస్సై విజయలక్ష్మి తమ సిబ్బందితో మూడు రైతు వేదికల వద్ద పర్యవేక్షణ చేపట్టారు. ఈ కార్యక్రమంలోని తహసీల్దార్ రవికుమార్, ఏవో వినయ్, ఎంఈవో సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, సీడీపీవో నిర్మలా జ్యోతి, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, ఎంపీటీసీ, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు దార వెంకటేశ్వరరావు, గుంపెన సొసైటీ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, ఉప సర్పంచ్ బాబురావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

## హాజరైన ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు

*ములకలపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :*

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది వేడుకల్లో భాగంగా శనివారం రైతు దినోత్సవ వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ములకలపల్లి, జగన్నాధపురం, పూసుగూడెం, పొగళ్లపల్లి రైతువేదికల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యేక రాష్ట్రానికి ముందు తర్వాత పదేళ్లలో జరిగిన అభివృద్ధిని రైతులకు వివరించి వ్యవసాయ రంగం తెలంగాణ రాష్ట్రంలో బాగా అభివృద్ధి చెందదిందని, దీనికి కేసీఆర్ పాలనే కారణమన్నారు. వ్యవసాయరంగంలో రైతులను



రాజు చేసింది కేసీఆర్ ప్రభుత్వమే అని సగర్వంగాచెప్పారు. ఆనాడు వ్యవసాయం దండగ అన్న వారికి పండుగ చేసి చూపించిన రైతుబాంధవుడు కేసీఆర్ అని కొనియాడారు. అనంతరం రైతువేదికల కరపత్రాలను ఆవిష్కంరించారు. అదేవిధంగా ఉత్తమ రైతులను శాలువాలతో సత్కంరించారు. తొలుత మెచ్చాకు రైతువేదికల వద్ద రైతులు పూలుచల్లి ఘనస్వాగతం పలికారు. చౌటుగూడెంలో పుల్లారావు తండ్రి దశదినకర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి కుటుంబసభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ వెంకటేష్, అధికారులు, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

# మండలంలో అంబరాన్నంటిన సంబురాలు

*చుంచుపల్లి, జూన్ 3 - ప్రభాతవార్త:*

మండలంలోని ప్రశాంతినగర్ గ్రామ పంచాయతీలోని రైతు వేదికలో తెలంగాణ రైతు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మొదటగా చుంచుపల్లి తండా గ్రామ పంచాయతీ నుంచి ఎడ్లబండ్ల ర్యాలీ భారీగా గ్రామస్తులు తలరి రావడం జరిగింది. పెనగడప గ్రామ పంచాయతీ నుంచి బైక్, ట్రాక్టర్, ఎడ్లబండ్ల ర్యాలీని, పెనుబల్లి పంచాయతీ నుంచి ఎడ్లబండ్లు, ట్రాక్టర్లు, మేళతాళాలతో డప్పు వాయిద్యాలతో భారీగా తరలి వచ్చారు. అనంతరం గౌతంపూర్ పంచాయతీ నుంచి ప్రత్యేక ఆకర్షణగా మహిళల కోలాటం బృందం



డప్పు వాయిద్యాలతో ఎంతో కోలాహలంగా బయల్దేరారు. అనంతరం రైతు వేదిక సభాస్థలి వదనద జాతీయ గీతం, ప్రభుత్వ సందేశం చదివి వినిపించారు. సాంస్కృతిక కార్యక్రమాలు స్వరభారతి స్కూల్ విద్యార్థులచే రైతు జీవన విధానం కేంద్రీయ ఎరువులపై ప్రదరన్శన ఇచ్చారు. రైతుబంధు, రైతుబీమా, కార్యక్రమ రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బదావత్ శాంతి, జెడ్పీ సీఈవో విద్యాలత, తహసీల్దార్ వనం కృష్ణప్రసాద్, ఎంపీవో గుంటి సత్యనారాయణ, ఎంపీడీవో మంగమ్మ, ఏవో రాజేశ్వరి, ఏఈవో మమత, ఎంపీటీసీలు రుక్మిణి,ముక్తి సరస్వతి, ఆర్తీ మక్కడ్, నాయకులు ఎండీ రజాక్, సర్పంచ్‌లు సాగర్, పద్మ, శ్రీను, కాశీ విశ్వనాధం, కార్యదర్శులు, రైతులు, పంచాయతీ గుమస్తాలు పాల్గొన్నారు.




# ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్‌గా రాంప్రసాద్‌రావు

*కొత్తగూడెం లీగల్, జూన్ 3 - ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఉత్తర్వుల మేరకు జిల్లా స్టాండింగ్ కౌన్సిల్‌గా అనుబ్రోలు రాంప్రసాద్‌రావును నియమించారు. ఈ నియామకం సంవత్సర కాలం ఉంటుంది. రాంప్రసాదరావు పాల్వంచ మండలం పాండురంగాపురం వాసి, కొత్తగూడెంలో డిగ్రీ వరకు చదివాడు విశాఖపట్నంలో లా కంప్లీట్ చేశారు. గతంలో పాల్వంచ మున్సిపాలిటీకి స్టాండింగ్ కౌన్సిల్‌గా పనిచేశారు. అధ్యక్షుడిగా మూడుసార్లు పనిచేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్‌కుమార్ మక్కడ్, కార్యవర్గ సభ్యులు, సీనియర్, జూనియర్ న్యాయవాదులు అభినందించారు.

# గ్రామాల్లో జయశంకర్ బడిబాట ప్రారంభం

*జూలూరుపాడు, జూన్ 3 - ప్రభాతవార్త:*



జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని శనివారం మండలంలో ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా హ్యాబిటేషన్‌లో రానయలీ నిర్వహించారు. విద్యార్థుల ఎన్‌రోల్‌మెంట్ చేసేందుకు గ్రామాల్లో ఇంటింటి సర్వేను చేపట్టారు. ఐదు సంవత్సరాలు దాటిన పిల్లలను అంగన్‌వాడీల సహకారంతో ఒకటో తరగతిలో చేర్పించే విధంగా కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో వెంకట్, గీత, సీతారాములు, భాస్కర్, శ్రీను, విజయలక్ష్మి, పద్మ, సుహాసిని, గోపాల్, బేగం, వీరస్వామిలు పాల్గొన్నారు.

# వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే

*చుంచుపల్లి, జూన్ 3 - ప్రభాతవార్త:*

మండలంలోని పెనగడప ఎంపీటీసీ అచ్చా నాగమణి, నాగరాజు దంపతుల కుమార్తె నవ్యశ్రీ వివాహం కృష్టంరాజుతో జరిగింది. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు పాల్గొని వధూవరులను ఆశీర్వదించి చీరాసారె పెట్టారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు, చుంచుపల్లి ఎంపీపీ బదావత్ శాంతి, కో ఆప్షన్ మెంబర్ ఆరీఫ్‌ఖాన్, టీబీజీకేఎస్ రజాక్, సీతారాములు, కుమారస్వామి, చుంచుపల్లి మండల టీఆర్‌ఎస్ అధ్యక్షుడు ఉమర్, పెనగడప ఉప సర్పంచ్ సంతోష్, ఆత్మకమిటీ డైరెక్టర్ బాలాజీ నాయక్‌లు పాల్గొన్నారు.



## సురక్ష దినోత్సవం విజయవంతం చేయండి

**-సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజగోపాల్**

పినపాక ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నేడు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించనున్న సురక్ష దినోత్సవం కార్యక్రమాన్ని మండల ప్రజలు విజయవంతం చేయాలని ఇ బయ్యారం సర్కిల్ ఇన్స్పెక్టర్ బి.రాజగోపాల్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత పోలీస్ శాఖలో ప్రజలకు అందుబాటులో తీసుకువచ్చిన సంస్కరణలు గురించి ప్రజలలో అవగాహన కల్పించడం కోసం చేసే కార్యక్రమాన్ని మండల ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. పోలీస్ శాఖలో నూతనంగా మహిళల కోసం తీసుకువచ్చిన ప్రత్యేక మహిళా పోలీస్ స్టేషన్‌ల విభాగం, మహిళల శాంతిభద్రత కోసం అందుబాటులో షీ టీం ఏర్పాటు, ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ఫ్రెండ్లీ పోలీస్ విధానం తదితర సంస్కరణలు ప్రజలకు పోలీసులకు మధ్య వారదిల పనిచేశాయని బాధితకుల తక్షణమే న్యాం అందించడానికి దోహద పడుతున్నాయిన ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆదివారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సురక్ష దినోత్సవ కార్యేక్రమాన్ని మండల ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పౌరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## మర్కోడు గ్రామంలో సీపీఐలో బారి చేరికలు

**-మొన్న మాజీ ఎంపిటిసి ఇప్పుడు మాజీ జెడ్పిటిసి రేపు ఎవరో ...?**

ఆళ్లపల్లి ప్రభాతవార్త:

ఆళ్లపల్లి మండలంలో మర్కోడు గ్రామంలో శనివారం వివిధ గ్రామాల నుండి 50 కుటుంబాలు సిపిఐ జిల్లా కార్యదర్శి షాబీర్ పాషా సభ అధ్యక్షుడు కొమరం హనుమంతు మండల కార్యదర్శి గోగ్గల కృష్ణ ఆధ్వర్యంలో మాజీ జెడ్పిటిసి గోగ్గెల లక్ష్మి, వివిధ గ్రామాల నుండి 50 కుటుంబాలతో సిపిఐ పార్టీలో చేరారు. గతంలో ఎర్రజెండా పార్టీ న్యూడెమోక్రసీలో ఎన్నో సంవత్సరాలు పనిచేసి తదనంతరం ఆళ్లపల్లి మండలంలో డెమోక్రసీ పార్టీ క్షీణించడంతో ప్రజల కోసం పనిచేయాలని నూర్యమక్రసి పార్టీలో ఎన్నో సమస్యలు ఎదుర్కొని ప్రజల కోసం పోడు భూములు రైతు పండించిన పంటల గిట్టుబాటు ధరలు ఈ లాంటివి పనిలో నిమగ్నమై పని చేసి తదనాతరం ఆ పార్టీ మండలంలో బలహీన అవడంతో కొంతకాలం ఓపికతో ఉండి ప్రజల కోసం పని చేయాలని, ప్రజల కోసం పోరాడాలని సిపిఐలో చేరామని వారన్నారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన ఉంటుందని, ఎన్నో సంవత్సరాలుగా సిపిఐ పార్టీ ప్రజల మధ్యలో ఉంటుందని, వివిధ పార్టీలు వచ్చి పోతున్నాయని సిపిఐ పార్టీ ఎక్కడికి పోదని వారన్నారు. జూన్ 11వ తారీఖున ప్రజా గర్జన మహాసభకు ప్రతి ఒక్కరు ఐక్యతగా పనిచేయాలని ప్రజాగర్జన మహాసభకు అధిక సంఖ్యలో పాల్గొనాలని, విజయవంతం చేయాలని వారాన్నరు. ఈ కార్యక్రమంలో హనుమంతరావు, రేసు ఎల్లయ్య, గొగ్గల కృష్ణయ్య, ఎస్‌కే రహీం, ఈసం సమ్మయ్య, రేసు సురేందర్, వజ్జ పగడయ్య, నరెడ్ల రాంబాబు, గొగ్గల శ్రీను, ఈసం రామకృష్ణ, కొమరం ముత్తయ్య, సుతారి కాంతారావు, కేశవులు, కనకయ్య, పరమ ఇమ్మానయేలు, లాజర్, గొగ్గల బుచ్చయ్య, గొగ్గల నర్సింహారావు, వెంకన్న, పాయం నర్సింహారావు, స్వరూప, నరెడ్ల కృష్ణ, కల్లీ భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



# అత్యంత ఘనంగా రైతు దినోత్సవం

**-మణుగూరు రైతు వేదికల్లో ప్రత్యేక సమావేశం, పలువురు రైతులకు సన్మానం**

**-రైతులందరితో సామూహిక భోజనాలు**

**-అన్ని వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ ధ్యేయం**

**-మణుగూరు జడ్పీటీసీ పోశం, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి**

మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3:

మణుగూరు మండలంలో తెలంగాణ రైతు దినోత్సవము శనివారం అత్యంత ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మణుగూరు మండలం గుట్టమల్లారం, తిర్లాపురం గ్రామాల్లోని రైతు వేదికల్లో రైతులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తొలుత రైతులు ట్రాక్టర్లు, ఎండ్ల బండ్లపై రైతు వేదికల వద్దకు డప్పు చప్పులతో ఊరేగింపుగా వచ్చి రైతు సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు సామూహిక భోజనం చేశారు. రైతు వేదికలను మామిడి తోరణాలు, అరటి చెట్లు, ఆకులతో అలంకరించారు. అనంతరం జరిగిన రైతు



సమావేశంలో వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు ప్రభుత్వం అందించే పథకాలపై అవగాహన కల్పించి ఎంత మంది రైతులు రైతు బంధు పథకం ద్వారా లబ్ధిపొందుతున్నారు. మండలంలో రైతు భీమా ద్వారా పరిహారం పొందిన రైతుల వివరాలు తెలిపారు. పలువురు రైతులను ఘనంగా సన్మానించారు. రైతు



సమావేశాల్లో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావులు పాల్గొని మాట్లాడుతూ అన్ని వర్గాల అభ్యున్నతే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం అని, రైతులను ప్రభుత్వం అన్ని రకాలుగా ప్రోత్సాహం అందజేస్తుం దన్నారు. ఈ కార్యక్రమం లో మణుగూరు తహసీల్దార్ కె.నాగరాజు, ఎంపీడీవో చంద్రమౌళి, ఎంపీవో వెంకటేశ్వర్లు, స్పెషల్ ఆఫీసర్ జి.శ్రీనివాస్, వైస్ ఎంపీపీ కరివేద వెంకటేశ్వ రరావు, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ దొండేటి రాంమ్మో హన్‌రావు, సర్పంచ్‌లు ఏనిక ప్రసాద్, బచ్చల భారతి, రజిత, జంపేశ్వరీ, ముత్తయ్య, కృష్ణవేణి, జ్యోతి, కామరాజు, సతీష్, తిరుపతమ్మ, రాంబాబు, రామకృష్ణ, సావిత్రి, ఈశ్వరమ్మ, ఎంపీటీసీ సభ్యులు కోటేశ్వరరావు, రామారావు, లక్ష్మయ్య, సరిత, సమ్మక్క, రమ్య, బాబురావు, రైతు బంధు కో ఆర్డినే టర్ ఆర్.వెంకటరెడ్డి, కో ఆప్షన్ సభ్యులు జావీద్ పాషా, ప్రభుత్వ అధికారులు, రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

పినపాక ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వ్యవసాయ అధికారులు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పినపాక ఆధ్వర్యంలో శనివారం రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలో గల పినపాక, ఇ బయ్యారం, జానంపేట రైతు వేదికలలో కార్యక్రమానిన నిర్వహించారు. మండల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పిలుపు మేరకు రైతులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఉత్తమ 15 మంది రైతులను ఎంపిక చేసి పిఏసిఎస్ అధ్యక్షుడు రవి శేఖర్ వర్మ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. వ్యవసాయ సాగు విధానంలో వారు అవలంబించిన నూతన విధానాల గురించి మండల రైతులకు అవగాహన



కల్పించారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకుగాను, ప్రాథమిక వ్యవసాయ సంఘం తరపున అదేవిధంగా వ్యవసాయ అధికారుల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి గుమ్మడి గాంధీ, వైసీపి కంది సూబ్బారెడ్డి, ఆత్మ కమిటి చైర్మన్ పొనుగోటి భద్రయ్య, మాజీ వైస్ ఎంపీపీ దాట్ల వాసుబాబు, స్థానిక సర్పంచులు గొగ్గల నాగేశ్వరరావు, రజిని, బాడిషా మహేష్, ఎంపీటీసీలు చింత పంటి సత్యం, కాయం శేఖర్, పోలిశెట్టి హరిష్, స్థానిక తహసిల్దార్ చల్ల ప్రసాద్, ఎంపీడీఓ వెంకటేశ్వర్లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల ప్రజాప్రతినిధులు, సంఘ డైరెక్టర్లు, సంఘ సీఈఓ సునీల్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

# రామాలయంలో దీపోత్సవం



భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకుని శనివారం సాయంత్రం దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి దేవస్థాన సిబ్బందితో కలిసి దీపోత్సవ కార్యక్రమాన్ని కన్నులపండువగా నిర్వహించారు. అదేవిదంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను సైతం నిర్వహించారు. శ్రీస్వామి వారి అంతరాలయంలో వేదపండితులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు.



### బంగారు తెలంగాణ దిశగా

# రాష్ట్రాన్ని సుభిక్షంగా తీర్చిదిద్దిన సీఎం కేసీఆర్

**-నగర మేయర్ పూనుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్**

**-ఘనంగా తెలంగాణ రైతు దినోత్సవం వేడుకలు**



ఖమ్మంకార్పొరేషన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భంగా దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా శనివారం తెలంగాణ రైతు దినోత్సవం వేడుకలను ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 15వ డివిజన్ రైతు వేదిక అల్లిపురం నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ, సుడా చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతుల కోసం ఏర్పాటు చేసిన అనేక సంక్షేమ పథకాలను వివరిస్తూ .. 60 ఏళ్ళ పాలనలో సాధించలేనిది అనతి కాలంలోనే స్వరాష్ట్రంలో మన రాష్ట్ర ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర్‌రావు బంగారు తెలంగాణ దిశగా రాష్ట్రాన్ని సుభిక్షంగా తీర్చిదిద్దారని వారన్నారు. విద్యుత్ కష్టాలు,నీటి సమస్యలు అధిగమించి అంతరించిపోతున్న చెరువులు కుంటలను పునర్వభివృద్ధి దిశగా మిషన్ కాకతీయ పథకాలను ఏర్పాటు చేసి చెరువుల పూడికను తీసి, వర్షపు నీరు వృధా కాకుండా నిలువలను పెంచి భూమిలో నీటి తేమను పెంచారని, అనేక ప్రాజెక్టులను నిర్మించి విద్యుత్ కోత లేకుండా విద్యుత్ కష్టాలను తీర్చారని, రైతుల కొరకు వ్యవసాయంలో అనేక మార్పులను తీసుకువచ్చి ఉచిత విద్యుత్‌ను అందిస్తూ రైతు భీమా, రైతులకు పెట్టుబడి పథకం, రైతుబంధు, రైతు శిక్షణ సమావేశ మందిరాలు, రైతు వేదికలను క్లస్టర్లు ఏర్పాటు చేయడం, ధాన్యపు నిలువబండా గారాలను ఏర్పాటు చేయడం, రైతు మద్దతు ధర ప్రకటించడం, సీఎం కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయక శాఖలో సాధించి నటువంటి విజయాలను వివరించి రైతులందికి కలిసి సామూహిక భోజనాలను చేశారు. రైతే రాజు అన్న మాట నిదర్శనంగా వ్యవసాయ రంగం బాగుంటే అన్ని రంగాలను ఆర్ధికంగా అభివృద్ధి చేసే విధంగా ముడిపడి ఉంటుందని అన్నారు. వ్యవసాయం ఉంటేనే మార్కెట్ ఉంటుందని, మార్కెట్ ఉంటేనే అభివృద్ది ఉంటుందని అన్నారు. భారతదేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా కొత్త వ్యవసాయక ఒరవడిని సృష్టించిన సీఎం కేసిఆర్‌కు రైతు దినోత్సవ సందర్భంగా వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు అర్బన్ తహసిల్దార్ శైలజ, స్థానిక కార్పొరేటర్ రావూరి కరుణాసైదుబాబు, 14వ డివిజన్ కార్పొరేటర్ కూరాకుల వలరాజు, 4వ డివిజన్ కార్పొరేటర్ జ్యోతిరెడ్డి, 16వ డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, వ్యవసాయ శాఖ అధికారులు ఏవో, ఏఈవో, తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటిని నా పార్టీలోకి ఆహ్వానించాను: కేఏ పాల్

**- కేసీఆర్ తెలంగాణని బ్రష్టు పట్టించారు**

**- రాబోయే ఎన్నికల్లో ప్రజాశాంతి పార్టీ అత్యధిక స్థానాలు గెలవడం ఖాయం**

**- విలేఖరుల సమావేశంలో కేఏ పాల్**



కొత్తగూడెం, జూన్ 3 - ప్రభాతవార్త:

మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డిని నా పార్టీలోకి రమ్మని ఆహ్వానించాను... ఆయన వస్తే ఖచ్చితంగా పదికి పది స్థానాలు గెలుచుకుంటారని ప్రజాశాంతి పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ అన్నారు. స్థానిక ప్రకాశం స్టేడియం ఎదురుగా ఉన్న పీఆర్ ఫంక్షన్ హాల్‌లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... రానున్న ఎన్నికల్లో తమ పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేస్తుందని చెప్పారు. అదే విధంగా శుక్రవారం పొంగులేటి శ్రీనివాసరెడ్డితో మాట్లాడి తమ పార్టీ అయిన ప్రజాశాంతి పార్టీలోకి రావాలని ఆకాంక్షించారు. వారు పార్టీలోకి వస్తే ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది స్థానాలు కైవసం చేసుకుంటామని తెలియజేశారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దుతానని మాయమాటలు చెప్పున్న కేసీఆర్ ధనిక రాష్ట్రంగా ఉన్న రాష్ట్రాన్ని నేడు అప్పుల ఊబిలోకి దించి దశాబ్ది వేడుకలు చేసుకుంటున్నారని యద్దేవ చేశారు. అదే విధంగా దేశానికి శనిలా దాపురించిన మోడీ ప్రభుత్వ సంస్థలను కాపాడటం మర్చిపోయి అంగట్లో కూరగాయలైనట్లు అమ్ముకుంటూ వెళ్తున్నారని, ఇలాంటి వారి చేతిలో దేశం రాష్ట్రాలు ఉంటే శ్రీలంక కన్నా దారుణమైన పరిస్థితికి మన దేశం వెళ్తుందని అన్నారు. బంగారు తెలంగాణ అని మాయమాటలు చెప్పున్న కేసీఆర్ కొద్ది రోజులు కొద్ది రోజుల క్రితం జరిగిన మునుగోడు ఎన్నికల్లో 174 గ్రామాలు ఉండగా 162 గ్రామాలు తాను తిరిగి చూశానని, ఒక్క రోడ్డు, ఒక్క కాలువ కూడా లేదని, ఇలాంటి దుస్థితిలో తెలంగాణ ఉందని అన్నారు. ఇదేనా బంగారు తెలంగాణ అని కేసీఆర్‌ను ప్రశ్నించారు. నిరుద్యోగుల పాలిట శనిలా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉన్నాయని, రానున్న ఎన్నికల్లో వీరి మాయమాటలు నమ్మవద్దని ప్రజలకు పిలుపునిచ్చారు.

## రామయ్య భక్తుల కొరకు వాటర్ డిస్పెన్సరీ వితరణ

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త ::

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానానికి అధిక ఎండలను సైతం స్వామి వారి దర్శనార్థం విచ్చేస్తున్న భక్తుల కొరకు దేవస్థానంలో సహాయ కార్యనిర్వహణాధికారి పనిచేస్తున్న ఎస్.బీ.రామకృష్ణారావు దంపతులు శనివారం వాటర్ డిస్పెన్సెరీని దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవికి అందజేశారు.



## భద్రాద్రి రామయ్యకు వెండి పళ్ళెం బహూకరణ

భద్రాచలం కల్చరల్, ప్రభాతవార్త ::



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారికి హైద్రాబాద్‌కు చెందిన రామయ్య భక్తులు వెండి పళ్ళెం బహూకరించారు. శనివారం శ్రీస్వామి వారి దర్శనార్థమై విచ్చేసిన దర్శనానంతరం ఈ వెండి పళ్ళాన్ని దేవస్థాన కార్యక్రమానికి ఎల్.రమాదేవికి అందజేశారు. ఈ వెండి పల్లెం బరువు 720 గ్రామాలను, దీని విలువ రూ.64వేలు అని వెల్లడించారు.




## బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్ నీరజ

ఖమ్మం కార్పొరేషన్, ప్రభాతవార్త :



ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో గల 26వ డివిజన్ సుగ్గుల వారి తోట నందు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని ఖమ్మం నగర మేయర్ పూనుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌లో ఇంటింటికి తిరిగి తమ పిల్లలను ఖాజీపుర ప్రభుత్వ పాఠశాల నందు చేర్పించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలలో అడ్మిషన్‌లు తెరిచి ఉన్నాయని 6వ తరగతి నుండి 10వ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం, తెలుగు మీడియంలలో బోధన తరగతులు ఉంటాయన్నారు. ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ఈఎం అండ్ టీఎంలో నాణ్యమైన విద్యాబోధన ఉచిత పాఠపుస్తకాలు, నోట్ బుక్స్, ఉచిత యూనిఫాం, 2 జతల యూనిఫాం రుచికరమైన, నాణ్యమైన మహ్యాహ్న భోజన ప్రయోగాత్మక, పరిశీలనాత్మక విద్యాభోధన ఉపాధ్యాయులచే విద్యాబోధన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలందు శిక్షణ, ప్రదర్శన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రతి విద్యార్థి పట్ల ప్రత్యేక శ్రద్ధ వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక తరగతులు ఏర్పాటు చేస్తున్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, 4వ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతిరెడ్డి, ఎస్ఎంసీ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఖాజీపుర, ఖమ్మం, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్లెక్సీపై జడ్పీటీసీ ఫోటో లేకపోవడంపై ఖండన

**-ప్రభుత్వ కార్యక్రమం పార్టీ కార్యక్రమంలా నిర్వహించారు**

**-జడ్పీటీసీ తెల్లం సీతమ్మ ఆరోపణ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త ::

దుమ్ముగూడెం మండలంలో శనివారం నిర్వహించిన తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ధి ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో జడ్పీటీసీ అయిన నాకు అవమానం జరిగిందని, ఫ్లెక్సీలో తన ఫోటో లేకుండా రైతు వేదిక వద్ద పెట్టిన ఫ్లెక్సీలో తన ఫోటో లేకపోవడాన్ని దుమ్ముగూడెం జడ్పీటీసీ తెల్లం సీతమ్మ తీవ్రంగా ఖండించారు. పెద్దనల్లబెల్లి రైతు వేదిక వద్ద గ్రామపంచాయతీ కార్యాలయం ఆధ్వర్యంలో రైతు వేదిక వద్ద ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలో ఎంపీపీ, సర్పంచ్, వివిధ పార్టీలకు చెందిన సర్పంచ్‌ల ఫోటోలు మాత్రంపెట్టి ప్రజాప్రతినిధి అయిన జడ్పీటీసీ ఫోటో పెట్టకపోవడం ప్రోటోకాల్‌ను ఉల్లఘించినట్లేనని ఆమె ఆరోపించారు. రైతు దినోత్సవ కార్యక్రమాన్ని ప్రభుత్వం కార్యక్రమంలా కాకుండా పార్టీ కార్యక్రమంలా నిర్వహించారని ఆమె ఆరోపించారు. ఇటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆమె విజ్ఞప్తి చేశారు.






## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలి

### -బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3ః*



మణుగూరు జడ్పీ కో-ఎడ్యుకేషన్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పటేల్ లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో శనివారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. 10 మంది టీచర్లు బృంధాలుగా ఏర్పడి తల్లిదండ్రులను, విద్యార్థులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాల గురించి అవగాహన కల్పించారు. మీరా హుస్సేన్, కుమారస్వామి, రత్నప్రసాద్, కారం సీతారామయ్య, పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## పేదవిద్యార్థినికి గౌతమీస్ఫూర్తి ఫౌండేషన్ ఆర్థికసాయం

*అశ్వాపురం,జూన్03,ప్రభాతవార్త.*



మండలపరిధిలోని నెల్లిపాకబంజర పంచాయతీకిచెందిన జి సుబ్బలక్ష్మి బీటెక్ ఫైనలియర్ చదువుతోంది.నిరుపేద కుటుంబానికి చెందడంతో ఫీజు చెల్లించే స్థోమతలేక గౌతమీ స్ఫూర్తి ఫౌండేషన్‌ను ఆశ్రయించగా స్పందించిన సభ్యులు శనివారం విద్యార్థిని ఇంటికివెళ్లి 15వేల రూపాయలు నగదు అందజేశారు.ఈ సందర్భంగా ఆమె ఫౌండేషన్‌కు కృతజ్ఞతలు తెలిపింది.నగదు అందజేసినవారిలో ఫౌండేషన్‌సభ్యులు కె సోమయ్య,ఎం ప్రదీప్,పెదిరెడ్ల శ్రీనివాస్,సర్పంచ్ గొ్రెముచ్చు వెంకటరమణ ఉన్నారు.

## ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు

కరకగూడెం,భాతవార్తః

తెలంగాణ రాష్ట్రం అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా కరకగూడెం మండలం భట్టుపల్లి రైతు వేదికలో ఎంపీపీ రేగా కాళిక,గ్రామ సర్పంచ్ ఉకే రామనాథం,తహసీల్దార్ ఉషాశారద ఆద్వర్యంలో రైతు దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు.సమీప గ్రామాల ప్రజలు రైతువేదికకు భారీగ తరలివచ్చారు.ఈ కార్యక్రమంంలో ఎంపీపీ రేగా కాళిక మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం సాదించుకున్న తరువాత 9 సంవత్సరాల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకొచ్చి రైతులకు తోడ్పాటును అందించడం జరిగిందన్నారు.వ్యవసాయానికి 24 గంటల కరెంటు, రైతు బంధు,రైతు భీమా,దళిత బంధు,వంటి ఎన్నో సంక్షేమ పథకాలు రైతులకు అందించడం జరిగిందన్నారు.అనంతరం ఆదర్శ రైతులను శాలువాతో సత్కరించారు. అధికారులు,రైతులు,నాయకులు పాల్గొన్నారు.



# ఘనంగా రైతు దినోత్సవవేడుకలు

*అశ్వాపురం,జూన్03,ప్రభాతవార్త.*



తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం రైతుదినోత్సవం మండలంలోని తుమ్మల చెరువు, అశ్వాపురం క్లస్టర్లలోని రైతువేదికలలో మొండికుంట క్లస్టర్ పరిధిలోని రైతులకు కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో వేడుకలు ఘనంగా నిర్వహించారు.తుమ్మలచెరువు క్లస్టర్‌లోని రైతువేదికలో మణుగూరు ఎడిఎ తాతారావు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి హాజరైన ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావుకు రైతులు, మహిళలు,చిన్నారులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా రేగా మాట్లాడుతూ క్లస్టర్ పరిధిలోని సర్వేనెంబర్లు 27మరియు71లోని రైతుల తీరినట్లేనని,వాటికి రైతుబంధు రైతుబీమా వర్తింపజేస్తామని తెలిపారు.మండల మారుమూల ప్రాంతాల గిరిజనుల స్వప్నాలు త్వరలో సాకారం కాబోతున్నాయని లోతువాగు,ఇసుకవాగులపై హైలెవల్ వంతెనలు పూర్తవుతాయని అన్నారు.అశ్వాపురం రైతువేదికలో మండల వ్యవసాయాధికారి సాయిశంతన్‌కుమార్ ఆధ్వర్యంలో, మొండికుంట కేవీఆర్ ఫంక్షన్‌హాల్‌లో ఎంపీఓ భూక్యా శ్రీనివాస్ ఆధ్వర్యంలో రైతుదినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా ఉత్తమ రైతులను శాలువాలతో సన్మానించారు.వేడుకలలో అడిషనల్ కలెక్టర్ కర్నాటి వెంకటేశ్వర్లు,ఎంపీపీ ముత్తినేని సుజాత,వైస్ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, జెడ్‌పీటీసీ సూదిరెడ్డి సులక్షణ ,ప్రజాప్రతినిధులు, అధికారులు రైతులు పాల్గొన్నారు.

## పప్పుల మల్లయ్య మృతి పట్ల పలు విప్లవ పార్టీలు సంతాపం

*మణుగూరు, ప్రభాతవార్త, జూన్ 3ః*



మణుగూరు మండలం పగిడేరు గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ ప్రతిఘటన పోరాట యోధుడు, ఉమ్మడి విప్లవ పార్టీల రాష్ట్ర నాయకులు పప్పుల మల్లయ్య(103) మృతి పట్ల న్యూడెమోక్రసీ, పలు విప్లవ పార్టీల నాయకులు శనివారం మృతిపట్ల సంతాపం తెలిపారు. తొలుత మల్లయ్య మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు. అనంతరం అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ రాష్ట్ర నాయకులు బానోతు హుక్లా, జీఎల్‌బీకేఎస్ రాష్ట్ర కార్యదర్శి ఎస్డీ నాసర్ పాషా, ప్రగతిశీల మహిళా సంఘం జిల్లా నాయకురాలు పెద్దగోని ఆదిలక్ష్మి, పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షులు దుర్గం ప్రణయ్‌కుమార్, న్యూడెమోక్రసీ నాయకులు మిడిదోడ్ల నాగేశ్వరరావు, ఆంగోతు మంగిలాల్, రవి, నాగార్జున, జగ్గన్న, వీరన్న, వివిధ పార్టీల ప్రజా సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో రైతు రుణమాఫీ చేపట్టాలి

*అశ్వాపురం,జూన్03,ప్రభాతవార్త.*

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో కేసీఆర్ రైతు రుణమాఫీ చేపట్టాలని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం ఆయన అశ్వాపురం సీఐటీయూ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత ఎన్నికలలో ఇచ్చిన హామీ నేటివరకు అమలు చేయకపోవడం దారుణమన్నారు. యాసంగిలో రైతులు పండించిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలోనే మగ్గుతున్నాయని, కొన్ని కేంద్రాలలో ధాన్యం లోడింగ్ కాక,లోడ్ అయిన లారీలు దిగుమతులు కాక లారీ యజమానులు,అన్నదాతలు నానా అవస్థలు పడుతున్నారని తెలిపారు.మిల్లర్లు తరుగు పేరుతో క్వింటాలుకు 10కిలోలు కటింగ్ పెట్టడంతో రైతులు తీవ్రస్థాయిలో నష్టపోతున్నా ంన్నారు. సమావేశంలో ఆయనతోపాటు గద్దల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



## అర్హులందరికి ప్రభుత్వ పథకాలు వర్తింపజేయాలి

*అశ్వాపురం,జూన్03,ప్రభాతవార్త.*



మండలంలో అర్హులందరికి డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు,ఆసరా ఫింఛన్లు,కొత్తరేషన్ కార్డులు,ఇండ్ల స్థలాలు మంజూరు చేయాలని శనివారం సీపీఐ ఎంఎల్ ప్రజాపంథ పార్టీ ఆధ్వర్యంలో తహశీల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి అనంతరం తహశీల్దార్ ఎం ఎ రాజుకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నూపా భాస్కర్,మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అనేకమంది పేదలు ఇండ్లస్థలాలు లేక సరియైన ఇండ్లు లేక నానా అవస్థలు పడుతున్నారని, కనీసవసతులు లేక పేదలు ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం దశాబ్ది ఉత్సవాల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం చేస్తుందన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా కళ్ళు తెరచి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల ఆర్గనైజర్ కాంపాటి జీవన్,డివిజన్ నాయకులు ఆర్ సాంభిరెడ్డి,మండలనాయకులు కోళ్ళ వెంకటేశ్వర్లు, పడిగ రాములు,ఎన్ రాజశేఖర్‌రెడ్డి,తాటి నరేష్,మడకం రాజు, భీమయ్య, కీర్తి,శైలజ,గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి బాల్యస్నేహితులు అండదండలు

*అశ్వాపురం,జూన్03,ప్రభాతవార్త.*



అశ్వాపురం పంచాయతీ చవిటిగూడెంకు చెందిన భూక్యా నాగేశ్వరరావు మే23న చింతూరువద్ద రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. 1994-95బ్యాచ్ పదవతరగతికి చెందిన మృతుని బాల్యస్నేహితులు శనివారం 60వేల రూపాయల నగదును మృతుని భార్యకు అందజేసి,అన్నివేళలా అండగా వుంటామని హామీ ఇచ్చారు.

# రైతన్నకు కొండంత అండ కేసీఆర్ : ఎమ్మెల్యే హరిప్రియ

**- స్వర్రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు**

**- దశాబ్ది ఉత్సవాల్లో మాట్లాడిన ఎమ్మెల్యే**





ఇల్లెందు, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం రైతుబంధు, రైతుబీమా లాంటి పథకాలు పెట్టి రైతన్నకు అండగా నిలిచారని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. ఇల్లెందు మండలం సుదిమళ్ల గ్రామ పంచాయతీ పరిధిలోని రైతువేధికలో శనివారం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్స వాల్లో భాగంగా నిర్వహించిన రైతు దినోత్స వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుదిమళ్ల స్టేజీ నుంచి రైతు వేదిక వరకు నిర్వహించిన రైతు ర్యాలీలో ఎమ్మెల్యే ట్రాక్టర్ నడిపి రైతులను ఉత్తేజ పరిచారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతుబంధు ద్వారా రైతుల ముఖాల్లో చిరునవ్వులు పూజించే విధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నారని తెలిపారు. వ్యవసాయ రంగం పండుగ అనే రీతిలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు చేపడుతుందని వెల్లడించారు. నియోజకవర్గంలో రైతుబంధు ద్వారా నాలుగేళ్లలో రూ.586 కోట్లు నిధులు కేటాయించిందని గుర్తు చేశారు. కల్తీ విత్తనాలు అమ్మకుండా పీడీ యాక్టు పెట్టిన ఏకైక రాష్ట్రంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్, జెడ్పీటీసీ వాంకుడోత్ ఉమాదేవి, ఎంపీపీ చీమల నాగరత్నమ్మ, సర్పంచులు కల్తి పద్మ, చీమల వెంకటేశ్వర్లు, ముక్తి వెంకటనర్సు, వల్లాల మంగమ్మ, తహసిల్దార్ కృష్ణవేణి, ఏడీఏ వాసవీరాణి, ఏవో సతీష్, ఏఈవో శృతి, మున్సి పల్ కమీషనర్ అంకుషావలి, పీఏసీఎస్ చైర్మన్ మెట్ల కృష్ణ, డీసీసీబి డైరెక్టర్ జనగం కోటేశ్వరరావు, ఆత్మ కమిటీ చైర్మన్ భావ్‌సింగ్, వైస్ఎంపీపీ ప్రమోద్, బీఆర్ఎస్ నాయకులు పులిగండ్ల మాధవరావు, శీలం రమేష్, ఖమ్మంపాటి రేణుక, యలమద్ది రవి, పరుచూరి వెంకటేశ్వరరావు, గిన్నారపు రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయం





టేకులపల్లి, ప్రభాతవార్త:

తెలంగాణ రైతుల అభివృద్దే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఇల్లందు శాసనసభ్యురాలు బానోత్ హరిప్రియనాయక్ అన్నారు. శనివారం తెలంగాణ దశాబ్ధి ఉత్స వాలలో భాగంగా రైతుదినోత్స వాన్ని మండలంలోని పెగళ్లపాడు, ముత్యాలంపాడు, సుక్కాలబోడు, బోడు క్లస్టర్ రైతు వేదికలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే ట్రాక్టర్ నడుపుకుంటూ, రైతులు రైతువేదికకు ఎద్దుల బండిలో డప్పులు రైతుల కోలాహలం మధ్యరైతు వేదికకు తరలివచ్చారు. రైతు వేదికలో జరిగిన కార్యక్రమంలో మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ అనే ముఖ్యమంత్రి సమాచారాన్ని వ్యవసాయ అధికారులు చదివి రైతులకు వినిపించారు. ఆనంతరం ఎమ్మెల్యే హరిప్రియనాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఏర్పడి తొమ్మిది సంవత్స రాలు పూర్తయి పదవ సంవత్స రంలో ప్రవేశిస్తున్నందున రాష్ట్ర ప్రభుత్వం 21రోజుల పాటు దశాబ్ధి ఉత్స వాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏరువాక పౌర్ణమి ముందు ఇట్టి పండుగ వాతావరణం నిర్వహంచుకోవడం ఆనందంగా ఉందన్నారు. తెలంగాణ ఏర్పడ్డాక వ్యవసాయం ఎంతో అభివృదినద చెందిందన్నారు. రైతులు ఆరు తడిపంటైన కంది, పత్తి అయిల్ ఫాం, సాగు చేయడం వల్ల అధిక లాభాలు ఉన్నాయని తెలిపారు. పది సంవత్స రాలలో పడావు పడ్డ భూములకు సాగు నీరు అందించి సాగు భూమి విస్తీరణం గణనియంగా పెంచారని అన్నారు. రైతు వేదికల నిర్మాణం, వ్యవసాయ విస్తీర్ణాధికారుల నియామకం, రైతు బంధు, రైతుభీమా వంటి పథకాలతో సమూల మార్పులు చేసిన ఘనత కేసీఆర్‌కు దక్కిందన్నారు. కేంద్రం ఎన్ని కొర్రీలు చేసిన ధాన్యం కొనుగోలు చేంద్రాల ద్వారా రైతులు ధీమాగా ఉండేలా ధాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. సబ్సిడీలతో ప్చి రొట్ట విత్తనాలు సరఫరా చేస్తున్నట్లు వివరించారు. సబ్సిడీ ఇచ్చి అయిల్ ఫామ్ సాగును ప్రోత్స హిస్తున్నట్లు తెలిపారు. మండల పరిధిలోని రైతు వేదికల వద్ద భోజన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో వ్యవసాయశాఖ అధికారులు, ప్రజా ప్రతినిధులు, సర్పంచులు, ఎంపీటిసిలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బడిబాట ప్రారంభంలో పాల్గొన్న డీఈవో





ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందులో శనివారం జరిగిన బడిబాట కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖాధికారి ఇ.సోమశేఖరశర్మ పాల్గొన్నారు. పిల్లల ఇళ్లకు వెళ్లి పిల్లాలను తానే స్వయంగా ప్రవేశ పత్రాన్ని నింపి బడిలో చేర్పించారు. అనంతరం ఇల్లెందు మెయిన్‌రోడ్డు ప్రభుత్వ ఉన్నత పాఠశాలో జరిగిన సమావేశంలో పాల్గొని ఉపాధ్యాయులకు పలు సూచనలు ఇచ్చారు. ఏరోజు చేర్పించిన విద్యార్థులను అదే రోజు ఆన్‌లైన్‌లో ప్రధానోపాధ్యాయులు నమోదు చేయాలని తెలిపారు. సకాలంలో పిల్లలందరికీ పాఠ్య పుస్తకాలు, యూనీఫామ్ అందించాలని తెలిపారు. అనంతరం బడిబాట ర్యాలీ నిర్వహించారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు, పలు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు. శనివారం బడిబాటలో మొత్తం ఐదేళ్ల వయస్సు నిండిన 620 మంది పిల్లలకు గాను 1వ తరగతిలో 21 మందిని, ఆరో తరగతిలో 20 మందిని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించినట్లు వెల్లడించారు. బడిబాట కార్యక్రమం ముగిసే నాటికి బడి ఈడు పిల్లలందరినీ పాఠశాలల్లో చేర్పించే విధంగా చర్యలు తీసుకోవాలని డీఈవో తెలిపారు. కార్యక్రమంలో ఎంఈవో పిల్లి శ్రీనివాసరావు, కాంప్లెక్సు ప్రధానోపాధ్యాయులు యాదమ్మ, శారద, లాలు, నాగేశ్వరరావు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఇతర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## రైతులకు మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్స వాల సందర్భంగా సుదిమళ్ల రైతువేదికలో జరిగిన రైతు దినోత్స వంలో పాల్గొన్న రైతులకు ఇల్లెందు పట్టణ ఫెర్టిలైజర్స్, ఫెస్టిసైడ్స్ డీలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏడీఏ వాసవీరాణి, ఏవో సతీష్, అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు నాళ్ల సోమసుందర్, మండల అసోసియేషన్ అధ్యక్షుడు వ్యామసాని జనార్ధనరావు, పొద్దుటూరి నాగేశ్వరరావు,



పవన్‌లోయ, వాసవి రాజేష్, నావెల్ లాహోటి డీలర్లు పాల్గొన్నారు.




## ప్రపంచ సైకిల్ దినోత్సవం



టేకులపల్లి, ప్రభాతవార్త:

మండలంలో ఘనంగా ప్రపంచ సైకిల్ దినోత్స వం శనివారం నిర్వహించారు. సులానగర్ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారి కందుల దినేష్ అదేశానుసారం మండలంలోని పల్లె దవాఖానాల పరిధిలో సైకిల్ ర్యాలీలు నిర్వహించినట్లు సిబ్బంది తెలిపారు. సైకిల్ ఉపయోగించడం వల్ల చక్కటి శరీర సౌష్టవంతో కూడిన ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని, రోగ నిరోధక శక్తి బలోపేతం చేయడానికి ఒత్తిడిని తగ్గించి మానసిక ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి , శ్యాస వ్యవస్థ ఊపిరితిత్తులు బలపడటానికి , కండలరాలు బలోపేతం అవ్వడానికి రక్త నాళాలు ఆరోగ్యానికి సైకిల్ తొక్కడం ఎంతో ఉపయోగ పడుతుందని వైద్యాధికారి అన్నారు. ప్రతి ఒక్కరు సైకిల్ వల్ల కలిగే ప్రయోజనాల గురించి ఆలోచించి సైకిల్ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ ర్యాలీలోపల్లె దవాఖాన వైద్యులు, ధరణి, హారిక, భార్గవి, శైలజ, అమూల్య, నిఖిత, ఇంద్రజ, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసురక్షపై అవగాహన



టేకులపల్లి, ప్రభాతవార్త:

జన సురక్షపై ఎస్బీఐ కొత్తగూడెం రీజినల్ మేనేజర్ కే. శ్రీనివాస రామారావు ప్రజలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడారు. పీఎంఎస్‌బివై, పిఎంజెజెబివై, ఏపివై సాచురేషన్ గురించి వివరించారు. కార్యక్రమంలో మేనేజర్ ఎఫ్ఐ ఎస్ రాజబాబు, ఎప్ఐ సపోర్టు ఆఫీసర్, వి.నాగరాజు, బ్యాంకు మేనేజర్ లత, ఫీల్డ్ ఆఫీసర్ ఉమర్, సిఎస్పీ మూడు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఇచ్చిన హామీలను అటకెక్కించిన కేసీఆర్ ప్రభుత్వం




ఇల్లెందు అర్బన్, ప్రభాతవార్త :

తెలంగాణ అమరులు కలలు కన్న స్వప్నాన్ని హేళన చేస్తూ కోట్లాది రూపాయల ఖర్చుతో రాష్ట్ర వ్యాప్తంగా విందు వినోదాలు చేస్తూ ఇచ్చిన హామీలను అటకెక్కించారని ప్రజాపంథా రాష్ట్ర నాయకులు చంద్ర అరుణ, ఐఎఫ్టీయూ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ యాకూబ్‌షావలి అన్నారు. సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా రాష్ట్ర మహాసభ ఇచ్చిన పిలుపులో భాగంగా ఇల్లెందులో శనివారం భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద తెలంగాణ దీక్ష దివస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ ఆకాంక్షలు పక్కన పెట్టి దశాబ్ద కాలంలో ఓటుబ్యాంకు ఆకర్షనీయ పథకాలను రూపొందించి ఎన్నికల్లో మళ్లీ అధికారాన్ని చేజిక్కించుకునేందుకు కార్యక్రమాలే తప్ప అభివృద్ధి లేదని విమర్శించారు. నీళ్ల పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టును తీసుకొచ్చి ప్రజాధనాన్ని పెద్ద మొత్తంలో దుర్వినియోగం చేశారని విమర్శించారు. నిరుద్యోగులు, రైతుల ఆత్మహత్యలు కేసీఆర్ ప్రభుత్వానికి పట్టదన్నారు. కార్యక్రమంలో నాయకులు పిల్లి మల్లేష్, మస్తాన్, శ్రీను, అనిల్, లక్ష్మి పాల్గొన్నారు.

# వ్యవసాయ కళాశాలలో ఘనంగా రైతు దినోత్సవం

**అశ్వారావుపేట రూరల్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని స్థానిక వ్యవసాయ కళాశాలలో రైతు దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను మెచ్చా ప్రారంభించి పలు రకాల స్టాల్స్‌ను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత స్థాయికి వెళ్ళి రాష్ట్ర



రైతాంగానికి నూతన సాంకేతికతను త్వరితగతిన అందించాలని సూచించారు. ఈ క్రమంలో ఎన్ఎస్ఎస్ విద్యార్థులకు సర్టిఫికెట్‌లను పంపిణీ చేశారు. కాగా కళాశాలలో పిజి ఏర్పాటుకు కృషిచేయాలని కోరుతూ ఎమ్మెల్యేకు విద్యార్థులు వినతిపత్రం అందజేశారు. వ్యవసాయానికి సంబందించి ఏర్పాటు చేసిన స్టాల్స్ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డీన్ సయ్యద్ అహ్మద్ హుస్సేన్, ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, బిఆర్ఎస్ నాయకులు యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రెడ్డి, కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




## రైతును రాజును చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యం



**దమ్మపేట ఏజెన్సీ, జూన్ 3, ప్రభాతవార్త:** రైతును రాజును చేయడమే ముఖ్యమంత్రి కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ సోయం ప్రసాద్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల లో భాగంగా దమ్మపేట మండలం, గండుగలపల్లి రైతు వేదికలో ఎంపీపీ సోయం ప్రసాద్ అధ్యక్షతన రైతు దినోత్సవ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రైతు వేదిక వద్దకు ట్రాక్టర్లతో, ఎడ్ల బండ్లతో భారీ ర్యాలీ తరలివచ్చారు. సీఎం కేసీఆర్ రైతు పక్షపాతి అని రైతని రాజును చేయడమే లక్ష్యమని అన్నారు. దళిత బంధువుతో దళితుల జీవిత గమనాన్ని మారుస్తున్నారని, రైతు బంధుతో రైతుకు అండగా, కళ్యాణ లక్ష్మీతో పేద, మధ్య తరగతి ఆడ పిల్లల తల్లిదండ్రులకు పెద్దన్నగా, ఆసరా, వృద్ధాప్య పింఛన్లతో ప్రతి కుటుబానికి అండగా ఉన్నారని, అటువంటి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా మనం అవకాశం కల్పించాలన్నారు. అనంతరం ఉత్తమ రైతులు పొన్నగంటి వెంకటేశ్వరరావు, బాబ్జీల ప్రసాద్, సోయం ప్రసాద్ లను సన్మానించారు. అనంతరం దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి మన్నెం రమేష్‌బాబు, దొడ్డా ప్రసాద్, కాసాని ప్రసాద్, ఆయిల్ ఫెడ్ ఆఫీసర్ బాలకృష్ణ, ఉద్యానవన అధికారి సందీప్, ఎంపీటీసీలు ఆంగోతు భాస్కర్‌రావు, శివ, కోటగిరి సత్యవతి, దొడ్డా నాగమణి, గూడపాటి వెంకట్రావు, సర్పంచ్‌లు మడకం సుశీల, ఇస్లావత్ నాగమణి, మోరంపూడి వెంకటేశ్వరరావు, గోగి రేణుక, సోయం భార్గవి, వేపకుంట్ల వెంకమ్మ, నారం రాజు, సున్నం రాము, తాటి అశోక్, ధార నర్సింహారావు, గుండె వెంకటేశ్వరరావు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా రైతు దినోత్సవ వేడుకలు

**ఎడ్లబండిపై ఎక్కి ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే**

**అశ్వారావుపేట టౌన్, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని మండల కేంద్రం అశ్వారావుపేటలో శనివారం రైతు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు పాల్గొని ఎడ్లబండిపై ఎక్కి ర్యాలీలో పాల్గొన్నారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు అనంతరం కెసిఆర్ సారధ్యంలో వ్యవసాయ రంగంలో ఎన్నో మార్పులు జరిగాయని అన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా కెసిఆర్ సంక్షేమ పథకాలు అమలు చేస్తూ రైతులకు వెన్నుదన్నుగా నిలుస్తున్నారని అన్నారు. వ్యవసాయానికి 24గంటల కరెంట్, రైతుబంధు, రైతు భీమా దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి, జెడ్పీటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, బిఆర్ఎస్ నాయకులు బండి పుల్లారావు, సత్యవరపు సంపూర్ణ, మోహన్‌రెడ్డి, యుఎస్ ప్రకాషరావు, మోహన్‌రెడ్డి, ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రైతుదినోత్సవ వేడుకలు

**దమ్మపేటరూరల్, ప్రభాతవార్త :** మండలంలోని మల్లారం,,,,గండుగులపల్లి, పట్వారిగూడెం,మల్లారం రైతువేదికల వద్దకు శాసనసభ్యులు మెచ్చా నాగేశ్వరరావు ఎండను సైతం లెక్కచేయకుండా ప్రతి రైతువేదిక వద్దకు హాజరయ్యారు. రైతులు, డ్వాక్రా మహిళలు వివిద సంఘాల నేతలు, జెపిఎ,సర్పంచ్‌లు, వ్యవసాయ శాఖాధికారులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులు నీరాజనాలు పట్టారు. ప్రతి వేధిక వద్ద పూల వర్షం కురిపించారు. . రైతులకు, దళితులకు, వితంతువులకు, వికలాంగులకు, ఒక్కరేమిటి ప్రతి ఒక్కరికి వ్యక్తిగతంగా ఆర్ధిక భరోసా కల్పించిన ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్కరే అని ఎమ్మెల్యే అన్నారు. మల్లారంలో గ్రామసర్పంచ్ రూప్ సింగ్, వైస్ యంపిపి దారా మల్లికార్జునరావుల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిందన్నారు. మల్లారం రైతువేధిక వద్ద ఉపసర్పంచ్ దారా యుగంధర్, సర్పంచ్ ఉయ్యాల వెంకటేశ్వర రావు, జిల్లా రైతుబంధు అధ్యక్షులు రావు జోగేశ్వరరావు, అధికారుల పర్యవేక్షణలో చక్కగా నిర్వహించారని, అన్నదానం బాగుందన్నారు. పట్వారిగూడెం వేదిక వద్ద జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, దొడ్డాకుల రాజేశ్వరరావు, గండుగులపల్లి లో యంపిపి సోయం ప్రసాద్ ,దొడ్డా రమేష్, ఆధ్వర్యంలో ఘనంగా జరిపారని ఎంఎల్ఏ అన్నారు. ప్రతిచోట అన్నదానం లో



రైతులు వందల సంఖ్యలో పాల్గొనడం చూస్తే తెలంగాణాపై రైతులకు ఉన్న మమతానురాగాలు కనిపిస్తున్నాయన్నారు. ఇదే ఆధరణ రాబోయే రోజుల్లో చూపాలని రైతులను, అధికారులను కోరారు. కార్యక్రమంలో వ్యవసాయాధికారి చంద్రశేఖర్‌రెడ్డి, తహశీల్దార్ స్వామి, పాల్వంచ ఎసిపి వెంకటేశ్వరరావు ,పంచాయితీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## బడి బాట ప్రారంభం



**దమ్మపేట ఏజెన్సీ, జూన్ 3, ప్రభాతవార్త:** పాఠశాలలు తిరిగి ప్రారంభించనున్న సందర్భంగా మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మస్తాన్ అలీ బడిబాట కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా బడి బాట కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మౌలిక వసతులు కల్పిస్తుందని ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను జాయిన్ చేసి వారికి ఉజ్వల భవిష్యత్‌ను అందించాలన్నారు. బడి బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరుగుతూ తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎంసీ చైర్మన్ పాకనాటి శ్రీనివాసరావు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రుల పాల్గొన్నారు.

# కొమ్మినేపల్లి రైతు వేదికను సందర్శించిన కలెక్టర్

**కామేపల్లి, ప్రభాతవార్త:** కామేపల్లి మండలం కొమ్మినేపల్లి రైతు వేదికను జిల్లా కలెక్టర్ విపి గౌతమ్,అడిషనల్ కలెక్టర్ స్నేహలత మొగిలి శనివారం ఆకస్మికంగా సందర్శించారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.అధికారులు, సిబ్బందికి పలు సలహాలు,సూచనలు చేశారు. ఉత్సవాల నిర్వహణ, రైతుల హాజరు, దశాబ్ది ఉత్సవాల విజయవంతం కొరకు తీసుకుంటున్న చర్యలను



అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ జి.రవిబాబు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.విజయభాస్కర్‌రెడ్డి, తహశీల్దార్ కోట రవికుమార్, సర్పంచ్ మూడు దుర్గాజ్యోతి, పీఏసీఎస్ చైర్మన్ ధనియాకుల హన్మంతరావు, ఏఈవో షేక్ మున్ని, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు యలమద్ది అప్పారావు, పంచాయితీ కార్యదర్శులు గుగులోత్ నెహ్రూ, రాజేష్, మాజీ సర్పంచ్ మూడు కృష్ణప్రసాద్ నాయక్, ప్రజా ప్రతినిధులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తొలుత రైతులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు గ్రామ పురవీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించారు.

## రైతులకు అందిస్తున్న సేవలపై ప్రచార సామగ్రి పంపిణీ

**కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** వ్యవసాయ మార్కెటింగ్ శాఖ ఇల్లందు వారి ఆధ్వర్యంలో శనివారం అందిస్తున్న సేవలను వివరిస్తూ మార్కెటింగ్ సిబ్బంది చాగర్ల లక్ష్మయ్య ప్రచారం నిర్వహించారు.ఏవో బి.తారాదేవి చేతుల మీదుగా ప్రచార సామాగ్రిని రైతులకు పంపిణీ చేశారు.రైతు సంక్షేమ పథకాలు, కొనుగోలు కేంద్రాల ద్వారా అందిస్తున్న సేవలు, సరుకుపై రుణం, మౌలిక వసతులు, మార్కెట్ యార్డ్‌ల అభివృద్ధి,నా తెలంగాణ కోటి రత్నాల వీణ, సీఎం కేసీఆర్ రైతు సందేశంను వివరిస్తూ ప్రచారం నిర్వహించి రైతులను చైతన్య పరిచారు.మార్కెటింగ్ సేవలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల రైతుబంధు కో ఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, ఉప సర్పంచ్ అజ్మీర అర్జున్, సీఈవో గాదె నాగయ్య, పంచాయితీ కార్యదర్శి డ్రెండ అనిల్‌కుమార్, రైతు నేస్తం అవార్డు గ్రహీత, ప్రముఖ సామాజికవేత్త చిలుముల రమేష్, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు కొనకంచి శంకర్‌రావు, తాటిపల్లి నర్సింహారావు,



రైతులు జల్లి రాములు, ఏఈవో వేదిత, ముత్తయ్య, కన్నమాల రాంబాబు, గండమాల చంద్రరావు, ఏనుటి రామనర్సయ్య, కన్నమాల శ్రీనివాస్, ఏపూరి పాపారావు,ముత్తిబోయిన రాంమూర్తి, ఎస్‌బిహెచ్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 5న విద్యుత్ విజయోత్సవ సభ

**కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త :** మండల వ్యాప్తంగా ట్రాన్స్‌కో ఆధ్వర్యంలో కొత్తలింగాల ఏఈ ఎన్.శ్రీనివాసులు సారధ్యంలో శనివారం ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఈ నెల 5వ,తేదీ ఉదయం 10గంటలకు ఇల్లందు పట్టణంలోలోని బొజ్జయిగూడెం ఎస్ఎఫ్ ఫంక్షన్ గార్డెన్స్‌లో నిర్వహిస్తున్న విద్యుత్ విజయోత్సవ సభలో రైతులు,రైతుబంధు కో ఆర్డినేటర్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, వినియోగదారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలని ప్రచారం నిర్వహించారు.ఈ ప్రచార కార్యక్రమంలో అంతోటి అచ్చయ్య, లైన్‌మెన్ ముడిక శ్రీనివాస్, నాగేశ్వ రావు, ప్రముఖ సామాజిక వేత్త చిలుముల రమేష్, రైతులు, పాల్గొన్నారు.

## తూముకు రిపేరు..వృధాగా పోతున్న నీరు- -పట్టించుకోని ఇరిగేషన్ శాఖ



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 3*

చెరువు తూముకు రిపేరు చేపట్టకపోవడంతో నీరు వృధాగా పోతున్న ఐబి శాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తుండటం ఆయకట్టు రైతులకు శాపంగా మారింది. ఒకవైపు సాగు నీరు వృధా చేయవద్దని ప్రభుత్వం ఆదేశిస్తున్న సంబందిత అధికారుల నిర్లక్ష్యంగా కారణంగా మరమ్మత్తులు చేయాల్సిన సమయంలో పట్టించుకోకపోవడం ఇరిగేషన్ శాఖ వైఫల్యానికి నిదర్శనం. సింగరేణి మండలం గాందీనగరం, గాదేపాడు మద్యగల భూపతిరాయ చెరువు అలుగు తూము షట్టర్ పాడైపోయి మూడు సంవత్సరాలు దాటుతుంది. షట్టర్ను మార్చకపోవడంతో నీరు వృధాగా వాగులోకి పోయి చివరి ఆయకట్టు పంటల చివరి దశలో నీరు అందక పొలాలు ఎండిపోయి రైతులకు నష్టం వాటిల్లుతుంది. ఈ విషయమై ఎన్నో మార్లు ఆయకట్టు రైతులు సంబందిత ఇరిగేషన్ ఇతర అధికారులకు మొరపెట్టుకున్నా పట్టించుకున్న నాధుడే లేడు. వాస్తవానికి వర్షాకాలం రాకముందే తూము మరమ్మత్తులు చేపడితే నీరు వృధా గాకుండా అరికట్ట వచ్చు. ఈ సంవత్సరమైనా వర్షాలు రాకముందే అలుగు తూము మరమ్మత్తులు చేపట్టాలని జిల్లా కలెక్టర్ను ఆయకట్టు రైతులు కోరుతున్నారు. రైతుల విజ్ఞప్తులను పట్టించుకుని ఇరిగేషన్ శాఖ మరమ్మత్తులకు నిదులు విడుదల చేయాలని ఆయకట్టు రైతులు ఈసాల నాగేశ్వరరావు, వెంకన్న, గోవర్దనగిరి దశరద, శేఖర్ ప్రసాద్ బక్కయ్య, కన్నయ్య, సారయ్య, బుచ్చయ్య తదితరులు కోరుతున్నారు.

## రైతుల ప్రయోజనం కోసమే సంక్షేమ పథకాలు



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 3*

తెలంగాణ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసమే అనేక పథకాలను అమలుచేస్తుందని సింగరేణి ఎంపిపి మాలోతు శకుంతల అన్నారు. సింగరేణి మండలం మాణిక్యారంలో మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు భూక్యా రంగారావు అధ్యక్షతన రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రైతులతో భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా రైతువేదికలో జరిగిన కార్యక్రమంలో ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ శాఖ చేపట్టిన రైతుబీమా, రైతుబంధు వంటి పథకాలు దేశానికే గర్వకారణమని అన్నారు. గత ప్రభుత్వాల తప్పిదాల వల్ల రైతుల పరిసి_తి అగమ్యగోచరంగా మారిన తరుణంలో వ్యవసాయపెట్టుబడుల కోసం ఖరీఫ్, రబీ సీజన్లలో ఎకరాకు పదివేల సాయం అందిస్తున్న ఘనత సిఎం కెసిఆర్కే దక్కుతుందన్నారు మిషన్ కాకతీయ వంటి పథకాల ద్వారా చెరువులలో పూడిక తీయడంతో పాటు సమృద్ధిగా వరదనీరు నిల్వ ఉండే దిశలో ప్రభుత్వం తీసుకున్నచర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయన్నారు రైతులకు సబ్సిడి ద్వారా విత్తనాలు, వ్యవసాయ పరికరాలు సమకూర్చటంతోపాటు దాన్యం నిల్వ చేసుకునేందుకు గిడ్డంగులను ఏర్పాటుచేసిందన్నారు. దళారుల ప్రమేయం తగి ంచే క్రమంలో ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా దాన్యం కొనుగోలు చేస్తుందన్నారు. ఎన్నో రైతు కుటుంబాలకు రైతుబీమా పథకం ద్వారా ఆర్థిక సాయం అందుతుందన్నారు. ఈ ఉత్సవాల్లో బాగంగా ఆదర్శంగా వ్యవసాయం చేసు_న్న పాకాలపాటి చంద్రయ్య, స్వరూప రాణి దంపతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. అదేవిధంగా మండల పరిధిలోని రొట్టమాకు రేవు రైతు వేదిక వద్ద రైతులు బారీ ర్యాలీ నిర్వహించారు. కాగా



అప్పాయిగూడెం రైతువేదిక వద్ద సర్పంచ్ అజ్మీర అరుణ ఆధ్వర్యంలో రైతు ఉత్సవాలు జరిగాయి. బారీ సంఖ్యలో రైతులు పాల్గొని వేదికల వద్ద సామూహిక బోజనాలుచేసారు. ఈ కార్యక్రమంలో మండల రైతు బంధు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు, కోఆర్డినేటర్ అడపా పుల్లారావు, సొసైటీ డైరక్టర్లు రోశయ్య, ఉపేందర్, మండల వ్యవసాయ అధికారి ఉమామహేశ్వరరెడ్డి, అడ్డగోడ అయిలయ్య, వ్యవసాయ సిబ్బంది ప్రకాశం, దివ్య, షాహిన్, సర్పంచ్లు ఈసం అరుణ, పద్మామంగ్యానాయక్, ఎఇఒలు, పంచాయతీకార్యదర్శులు, ఐకెపి సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## రైతుల సమస్యలను అర్థం చేసుకున్న రాష్ట్ర ప్రభుత్వం



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 3*

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలల్లో బాగంగా శనివారం సింగరేణి మండలం ఉసిరికాయలపల్లి పంచాయతీలో గల రైతువేదిక వద్ద గ్రామ సర ్పంచ్ బానోతు బన్సీలాల్ అధ్యక్షతన రైతు దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లా_డుతూ తెలంగాణ ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు 9 సంవత్సరాల ప్రభుత్వ పాలనలో సాగునీటి కోసం కాళేశ్వరం ప్రాజెక్టుతోపాటు మరెన్నో ప్రాజెక్టులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. ప్రతి సంవత్సరం రైతులకు ఖరీప్, రబీ సీజన్లలో ఎకరాకు రూ 10వేల చొప్పున పెట్టుబడి ఆర్థిక సాయం అందజేయడంతోపాటు రైతుబీమా, సబ్సిడిలపై విత్తనాలు, వ్యవసాయ పరికరాలు అందజేస్తున్నట్లు చెప్పారు రైతుల వద్ద నుండి దాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధర అందిస్తు ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. గత ప్రభుతా ్వల పాలనలో ఇబ్బందుల పాలైన రైతులు నేడు ఎంతో సంతోషంగా ఉన్నారని అన్నారు దేశంలో ఏ రాష్ట్రంలోను రైతు సంక్షేమ పథకాలు అమలు జరగటం లేదని తెలిపారు. సర్పంచ్ బన్సీలాల్ మాట్లాడుతూ రైతు దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందజేస్తున్న పథకాల పట్ల సంతృప్తి వ్యక్తం చేసారు. రైతు ఉత్సవాలు జరిగే వేదిక వద్ద ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వెయ్యి మంది రైతులకు తగు సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. రైతుల ఋణమాఫీ విషయంలో ప్రబుత్వం సరైన నిర్ణయం తీసుకుంటే ఎంతో ప్రయోజనం చేకూరుతుందన్నారు. రైతుబంధు పథకం ద్వారా ప్రతి సంవత్సరం రైతులకు అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో ప్రయోజనకరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వాంకుడోతు జగన్, ఆర డబు ్ల ఎస్ ఎఇ నరేందర, మండల బిఆర్ఎస్ అధ్యక్షులు ఉమాశంకర్, తోటకూరి శోభారాణి, రాంబాబు, నాగండ్ల జగన్, మారు సక్రు, తదితరులు పాల్గొన్నారు.

## రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం: ఎమ్మెల్యే నోముల భగత్

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 3:*

రైతు సంక్షేమమే లక్ష్యంగా బీఆర్ఎస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే నోముల భగత్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా శనివారం రైతు దినోత్సవాన్ని కొత్తపల్లి రైతు వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అధ్యక్షతన రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్, పెట్టుబడి సహాయానికి రైతు బంధు పథకాన్ని అందించి రైతు పండించిన ప్రతి గింజను దేశంలో ఎక్కడా లేనివిధంగా కొనుగోలు చేసిన ఏకైక నాయకుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. హాలియా ప్రధాన సెంటర్ నుంచి కొత్తపల్లి రైతు వేదిక వరకు ట్రాక్టర్ నడుపుతూ ర్యాలీ నిర్వహించి రైతులను ఉత్సాహపరిచారు. వ్యవసాయ సాగులో మెలుకువలను పాటించి అధిక దిగుబడులను సాధించిన ఉత్తమ రైతులను శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ కుష్బూ గుప్తా, జెడ్పీ వైస్ చైర్మన్ ఇరిగి పెద్దులు, రాష్ట్ర మాజీ అప్కాబ్ చైర్మన్ యడవలిల విజయేందర్రెడ్డి, మార్కెట్ చైర్మన్ జవ్వాజి వెంకటేశ్వర్లు, కూరాకుల వెంకటేశ్వర్లు, చెరుపల్లి ముత్యాలు, బూడిద స్వాతి, ఉర్లగొండ వెంకటయ్య, ప్రసాద్నాయక్, దొరేపల్లి వెంకన్న, చాపల సైదులు, అన్వర్ రావుల లింగయ్య, బందిలి పెదసైదులు, దుర్గారావు, కిసరి రాంరెడ్డి, అంజనేయులు, పంగా లక్ష్మన్, రంగారెడ్డి, ఎల్లయ్య, బాలు, జానకిరాములు, వ్యవసాయాధి కారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.




## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎంఎల్ఏ



*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 3*

సింగరేణి మండలంలోని పాటిమీదగుంపు, నానునగర్ తండా, బోటితండా గ్రామాలలో శనివారం వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములునాయక్ విస్తృతంగా పర్యటించి పలు కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసారు. పాటిమీదగుంపుకు చెందిన చందావత్ మహేష్ దివ్యల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నానునగర్ తండా సర్పంచ్ మాలోతు రాంజీ ఇటీవల రోడ్డు ప్రమాదానికి గురై ఇంటివద్ద ఉన్న సర్పంచ్ను ఎంఎల్ఏ పరామర్శించారు. బోటితండా సర్పంచ్ ధరమ్సోతు మౌనిక అత్త బిక్కి ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు. అదేవిధంగా ఇటీవలే వివాహమైన బానోతు శారద, సెటరాంల కుమార్తె అఖిలను ఆశీర్వదించారు. ఇటీవల అనారోగ్యంతో మరణించిన కొర్ర లక్ష్మణ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాలలో మండల బిఆర్ఎస్ అధ్యక్షులు పెదబోయిన ఉమాశంకర్, ఎంపిపి మాలోతు శకుంతల, అజ్మీర వీరన్న, తోటకూరి రాంబాబు, మర్సకట్ల రోశయ్య, వాంకుడోతు నరేష్, సర్పంచ్లు మాలోతు కిషోర్, బానోతు శంకర్, సక్రాం, ధర్మసోతు మౌనిక మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్యా రాంకిషోర్ నాయక్, యర్రబెల్లి రఘు, బానోతు కోటి తదితరులు పాల్గొన్నారు.

## నిర్వహణ తీరు పట్ల జాయింట్ కలెక్టర్ తీవ్ర అసంతృప్తి

### -సరైన ఏర్పాట్లు చేయాలని ఆదేశం

*కారేపల్లి, ప్రభాతవార్త, జూన్ 3*



తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా శనివారం రొట్టమాకురేవు, అప్పాయిగూడెం గ్రామాలలో రైతు దినోత్సవ వేడుకలకు సంబందించి ఏర్పాట్లను ఖమ్మం జిల్లా జాయింట్కలెక్టర్ స్నేహలత మొగిలి పరిశీలించారు. రొట్టమాకురేవు వేదిక వద్ద నిర్వహిస్తున్న ఏర్పాట్ల తీరుపై అసహనం వ్యక్తం చేసారు. ఈ పరిధిలో వెయ్యి మంది రైతులకు ఏర్పాట్లు చేయాల్సి ఉండగా కేవలం 400కి పైగా కుర్చీలు ఉండటం ఏంటని ప్రశ్నించారు. సంబంధిత గ్రామాలలో రైతులకు సరైన సమాచారం ఇవ్వలేదా అని నిర్వాహకులను నిలదీసారు. రైతు ఉత్సవాలకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సదుపాయాలు కల్పించాలని ఎంపివో, కార్యదర్శులను ఆదేశించారు. అదేవిధంగా అప్పాయిగూడెం రైతువేదిక వద్ద జరుగుతున్న ఏర్పాట్ల గురించి ఎంపిడివో చంద్రశేఖర్, ఇతర అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాలలో మండల స్పెషల్ ఆఫీసర్ అజయ్కుమార , ఎస్ఐ రామారావు, సర్పంచ్లు ఈసం అరుణ, భద్రం, అజ్మీర అరుణ, ఎంపివో శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# సత్తుపల్లిలో అంబరాన్నంటిని "రైతు" సంబరాలు

- దండుగ అన్న వ్యవసాయాన్ని పండుగలా చేసుకుంటున్న రైతులు -రైతు దినోత్సవ వేడుకలలో ఎమ్మెల్సీ మధు, ఎమ్మెల్యే సండ్ర

**సత్తుపల్లి, జూన్ 3, ప్రభాతవార్త:**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా రెండవ రోజు అయిన శనివారం రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య ఆధ్వర్యంలో రైతు సంబరాలు అంబరాన్నంటాయి. మండలంలోని పలు గ్రామాల నుంచి రైతులు పెద్ద ఎత్తున రైతు







దినోత్సవ వేడుకకు మండలంలోని కొత్తూరు రైతు వేదిక వద్దకు పెద్ద ఎత్తున ట్రాక్టర్లతో రైతులు చేరుకోగా, అక్కడి నుంచి వయా సత్తుపల్లి పట్టణం మీదుగా కాకర్లపల్లి రైతువేదిక వరకు భారీ ర్యాలీగా ట్రాక్టర్లతో రైతులు చేరుకోవడం జరిగింది. ర్యాలీలో వ్యవసాయ ఉత్పత్తులను అలంకరించిన వివిధ రకాల ఫ్లెక్సీలతో కూడిన శకటాలను ట్రాక్టర్లకు కట్టగా, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ ఆధ్వర్యంలో 200 అడుగుల ఎత్తుగల బతుకమ్మను ఈ ర్యాలీలో ఆకర్షణగా చూపరులను ఆకట్టుకుంది. అదే విధంగా సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ చిత్ర పటాలు, రైతులు నేస్తం ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య చిత్ర పటాలు, ముందుగా భాగంగాలో ర్యాలీలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు కొత్తూరు రైతు వేదిక వ ద్ద ఏర్పాటు చేసిన సభలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వ్యవసాయాన్ని కొందరు దండగలా మార్చారని, అలాంటి వ్యవసాయాన్ని నేడు సీఎం కేసీఆర్ రైతు పక్షపాతిగా ఉంటూ రైతు భీమా, రైతు బంధు, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడంతో పాటు రైతులకు తదితర సదుపాయాలు కల్పించడంతో నేడు రాష్ట్రంలో వ్యవసాయాన్ని రైతులు పండుగ వాతావరణంలో జరుపుకుంటున్నారని ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యలు అన్నారు. తెలంగాణ ఏర్పడక ముందు రాష్ట్రంలో కోటి ఎకరాలలో పంటలు సాగు చేస్తే నేడు రాష్ట్రంలో 2 కోట్ల ఎకరాలకు పైగా పంటలు సాగు చేస్తున్నారని వారు అన్నారు. ధాన్యం ఉత్పత్తిలో ఒకప్పుడు 15వ స్థానంలో రాష్ట్రం ఉంటే, నేడు మొదటి స్థానానికి పోటీ పడుతుందని ఈ సందర్భంగా వారు అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో అమలు కానటువంటి రైతు పథకాలు తెలంగాణ రాష్ట్రంలోనే పెద్ద ఎత్తున రైతులకు అమలు చేస్తూ రైతులకు పక్షపాతిగా సీఎం కేసీఆర్ నిలిచి చరిత్ర సృష్టించారని వార అన్నారు. రైతు దినోత్సవం సందర్భంగా ఉత్తమ రైతులను ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే సండ్రలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డా హైమావతి శంకర్‌రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, కల్లూరు ఆర్డీఓ సీహెచ్. సూర్యనారాయణ, సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, ఆత్మ కమిటీ చైర్మన్ వనమా వాసు, డీసీసీబి డైరెక్టర్ చల్లగుళ్ల కృష్ణయ్య, తహసీల్దార్ టి . శ్రీనివాసరావు, ఏడీఏ వి. నర్సింహారావు, ఏఓ శ్రీనివాసరావు, జెడ్పీటీసీ కె. రామారావు, ఎంపీడిఓ సీహెచ్. సుభాషిణి, ఎంపీటీసీ వీసంపల్లి వెంకటేశ్వర్లు, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె. రఫి, మల్లూరు అంకం రాజు, యూత్ అధ్యక్షులు వల్లభనేని పవన్, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, గ్రాండ్ మౌలాలి, కార్యకర్తలు, హాజరైనారు.

# ఆకర్షణీయంగా కొత్తూర్లు పంచాయతీ అభివృద్ధి పథకాల ఫ్లెక్సీ

**సత్తుపల్లి, జూన్ 3, ప్రభాతవార్త:**
తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా రెండవ రోజు రైతు దినోత్సవం సందర్భంగా మండలంలోని కొత్తూరు రైతువేదిక వద్ద సర్పంచ్ ఒగ్గు విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథకాలతో అత్యంత సుందరంగా ఫ్లెక్సీలు అలంకరించి అధికారులకు, రైతులకు కనువిందు చేసే విధంగా ఏర్పాటు చేశారు. జిల్లాలో ఉత్తమ గ్రామ పంచాయతీగా ఎన్నికై, ఇటీవల ఖమ్మం కలెక్టరేట్ వద్ద రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ మరియు కలెక్టర్ వీపీ. గౌతమ్‌ల ఆధ్వర్యంలో ఉత్తమ పంచాయతీ అవార్డు అందుకున్న సర్పంచ్ విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డి పంచాయతీలో ప్రజలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఫ్లెక్సీ పై చిత్రీకరించడం జరిగింది. ఈ పంచాయతీలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వైకుంఠ దామం, మిషన్ భగీరథ, పల్లె ప్రకృతి వనం, రైతు వేదిక, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, ఆసరా పింఛన్లు, అంతర్గత రహదారులు, క్రీడా మైదానం, పల్లె దవాఖాణ, గ్రామ పంచాయతీ ట్రాక్టర్,





దంపింగ్ యార్డు తదితర ప్రజలకు చేసిన అభివృద్ధి పథకాలను ఈ ఫ్లెక్సీలో ముద్రించి రైతు వేదిక వద్ద ఏర్పాటు చేయగా, ఎమ్మెల్సీ తాత మధు, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఆర్డీఓ సూర్యనారాయణ, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, ఆత్మకమిటీ చైర్మన్ వనమా వాసు, మున్సిపల్ చైర్మన్ మహేష్ తదితర అధికారులు, ప్రముఖులు ఈ ఫ్లెక్సీని చూసి సర్పంచ్ విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డిని అభినందనించారు. అదే విధగా రైతు వేదిక వద్ద నవ ధాన్యాలతో చూపరులను కను విందు చేసే విధంగా (కందులు, పెసులు, ఉలవలు, నువ్వులు, అలసందలు, బొబ్బర్లు, మినుములు, వరి ధ్యాన్యం, శనగలు) రైతు బాంధవుడు సీఎం కేసీఆర్, కేటీఆర్ చిత్ర పటాన్ని, రాజ్య సభ సభ్యులు బండి పార్థశారథిరెడ్డి, ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యల చిత్ర పటాలను నవ ధాన్యాలతో చిత్రీకరించారు. ఈ చిత్రాలు చూపరులను ఆకట్టుకునే విధంగా ఏర్పాటు చేసిన సర్పంచ్ విజయలక్ష్మీ శ్రీనివాసరెడ్డిని అభినందించారు.

# తల్లాడలో రైతు దినోత్సవ వేడుకలు

**తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త**
తల్లాడ మండలంలో రైతు దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. మండలంలోని రైతు వేదికల వద్ద రైతులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమానికి ముందు తల్లాడ, అన్నారుగూడెం గ్రామాలలో బీఆర్ఎస్ నాయకులు ట్రాక్టర్లపై బల ప్రదర్శనగా ర్యాలీ నిర్వహించారు. త్వరలోనే ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో సంబరాలను అంబరాన్నంటేలా







నాయకులు ప్రచారం నిర్వహించారు. అన్నారుగూడెంలో ఎంపిపి దొడ్డా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. తల్లాడలో మండల అధ్యక్ష కార్యదర్శులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, డి. వెంకటలాల్, దూపాటి భద్రరాజు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, షేక్ ఈసుబ్ ర్యాలీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డి, తహశీల్దార్ శ్రీలత, ఎస్సై పి. సురేష్, ఏఓ తాజుద్దీన్ సర్పంచ్ పి.సంధ్యారాణి, కార్యదర్శి సువర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

## సత్తుపల్లి వార్త



# డీఆర్‌డిఓలో సైంటిస్ట్‌గా మండల యువకుడు

**పెనుబల్లి, జూన్ 03, ప్రభాతవార్త**
బెంగుళూరు డీఆర్‌డిఓలో పెనుబల్లి మండలం రామచంద్రారావు బంజర్ గ్రామానికి చెందిన చెన్ను నరేష్ శనివారం ఎంపికయ్యాడు. సాధారణ పేద వ్యవసాయ కుటుంబానికి చెందిన రామయ్య, లక్ష్మీ దంపతుల కుమారుడు నరేష్ బీటెక్ పూర్తి చేసి 2013లో డీఆర్‌డిఓలో టెక్నికల్ ఆఫీసర్‌గా విధులు నిర్వహిస్తూ సైంటిస్ట్ ఎంట్రన్స్ పరీక్షలకు ప్రిపేర్ అయ్యాడు. ఈ ఏడాది జరిగిన గేట్ పరీక్షలో అర్హత సాధించి సైంటిస్ట్ ఇంటర్వ్యూకు 3 దశలలో విజయం సాధించి శనివారం బెంగుళూరు డిఆర్‌డిఓలో సైంటిస్ట్‌గా ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా గ్రామస్థులు నరేష్‌ను అభినందించారు.



# మండలంలో ఘనంగా రైతు దినోత్సవ వేడుకలు



**పెనుబల్లి, జూన్ 03, ప్రభాతవార్త**
తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా రైతు దినోత్సవ వేడుకల్లో భాగంగా మండల పరిధిలోని తాళ్ళపెంట క్లస్టర్ పరిధిలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య రైతులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. మోటార్ సైకిల్, ట్రాక్టర్లతో వందలాది మంది రైతులతో పాల్గొని రైతు వేదిక వద్ద నుంచి నిర్వహించిన రైతు దినోత్సవ సంబరాల్లో సండ్ర పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రంగంలో చేసిన



అభివృద్ధిని రైతు సంక్షేమ పథకాలను ఎమ్మెల్యే సండ్ర రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఏసిసి బి. రామానుజం, తహశీల్దార్ ఎం. రమాదేవి, ఎంపిడిఓ కావూరు మహాలక్ష్మి, ఏఓ ప్రసాద్ రాజు, ఎస్ఐ జి. సూరజ్, ఎఈఓ నాగరాజు, సూరపురెడ్డి కిరణ్‌రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కనగాల వెంకటరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ప్రజా గర్జనను విజయవంతం చేయండి



**తల్లాడ, జూన్ 03, ప్రభాతవార్త**
ఈ నెల 11న కొత్తగూడెంలో జరిగే ప్రజా గర్జనను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ పిలుపునిచ్చారు. మండల కేంద్రమైన తల్లాడలో సిపిఐ మండల కార్యదర్శి ఒర్సు రమేష్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఐ మండల సమితి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బడుగు, బలహీన వర్గాలపై ఉక్కు పాదం మోపుతున్నాయని, ఈ ప్రజా గర్జన ద్వారా సిపిఐ ప్రజల సమస్యలను చెప్పేందుకు సిద్ధమవుతుందని, బడుగు, బలహీన వర్గాలు, కార్మికులు, కర్షకులు, యువజన, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు రావి శివరామకృష్ణ, రామాంజనేయులు, సిపిఐ జిల్లా నాయకులు మద్దోజు శ్రవణ్‌కుమార్, మండల నాయకులు రాయప్ప, పఠాన్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

# రైతాంగం అభివృద్ధి, సంక్షేమమే సిఎం కేసిఆర్ ధ్యేయం: కందాళ

*నేలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:*

రైతాంగ ం అభివృద్ధి, సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వ ధ్యేయమని పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డి వెల్లడించారు. ఇది రైతు ప్రభుత్వమని, ముఖ్యమంత్రి కేసిఆర్ రైతుల పక్షపాతి అని, నిరంతరం రైతుల మేలు కోసమే పని చేస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ అని ఆయన

కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా శనివారం ముజ్జుగూడెం గ్రామంలోని రైతు వేదిక నందు రైతు దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కందాళ ఉపేందరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో రాష్ట్ర వ్యవసాయరంగం ఎంతో అభివృద్ధి సాధించిందన్నారు. రైతాంగానికి రైతుబంధు, ఇరవై నాలుగు గంటల కరెంట్, రైతు బీమా, కాళ్ళేశ్వరం వంటి ప్రాజెక్ట్ కట్టి లక్షలాది ఎకరాల పంటలకు సాగునీరు ఇస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ, ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ ఆని ఆయన తెలిపారు. ముజ్జుగూడెం గ్రామ సర్పంచ్, మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ రైతు దినోత్సవం వేడుకల సభలో మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు శాఖమూరి సతీష్, ముజ్జుగూడెం ఎంపిటిసి మెంబర్ మేళ్ళచెరువు అరుణ, ఆచార్లగూడెం గ్రామ సర్పంచ్ రేగూరి శ్రావణ్‌కుమార్, అనాసాగరం, ముజ్జుగూడెం గ్రామాల రైతు సమన్వయ సమితి కన్వీనర్‌లు





మేళ్ళచెరువు నాగేశ్వరరావు, దండా సత్యనారాయణ, నాచేపల్లి పిఏసిఎస్ అధ్యక్షుడు తన్నీరు సత్యనారాయణ, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు. అలాగే, మండలంలోని నేలకొండపలి ్ల, కొంగర, రాజేశ్వరపురం, సుర్దేపల్లి, చెరువుమాధారం, నాచేపల్లి క్లస్టర్ గ్రామాలలో కూడా రైతు దినోత్సవం వేడుకల సంభరాలు ఘనంగా నిర్వహించారు. ఈ రైతు దినోత్సవం వేడుకల సందర్భంగా మండ్రాజుపలి ్ల గ్రామంలోని రైతు వేదిక నందు జరిగిన రైతు దినోత్సవం సంభరాలలో రైతుల సమస్యల పై పాలేరు శాసనసభ్యుడు కందాళ ఉపేందరరెడ్డిని బోదులబండ గ్రామ రైతు తాటికొండ నాగేశ్వరరావు నిలదీసి ప్రశ్నించడంతో ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి కొంత ఆగ్రహం వ్యక్తం చేసారు. రుణమాఫీ ఏమైందని, రైతులకు ఏమి చేసారని రైతు దినోత్సవం సంభరాలు దేనికని సదరు రైతు తాటికొండ నాగేశ్వరరావు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డిని గట్టిగా ప్రశ్నించారు. రైతు తాటికొండ నాగేశ్వరరావుకు మద్దతుగా మరి కొందరు రైతులు ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డిని ప్రశ్నించారు. దీంతో ఎమ్మెల్యే కందాళ ఉపేందరరెడ్డి అసహనం వ్యక్తం చేస్తూ అక్కడి నుంచి వెళ్ళి పోయారు.

# కామేపల్లిలో కోలాహలంగా రైతు దినోత్సవం

*కామేపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:*

తెలంగాణ సర్కార్ హయాంలో వ్యవసాయ రంగంలో అద్భుత విజయాలను సాధించామని ఏవో బి.తారాదేవి, మండల రైతుబంధు కో ఆర్డినేటర్ అంతోటి అచ్చయ్య, వైస్ ఎంపీపీ అజ్మీర విజయలక్ష్మీ, ఉప సర్పంచ్ అజ్మీరా అర్జున్, రైతు సమన్వయ సమతి సభ్యులు కొనకంచి శంకర్‌రావు, తాటిపల్లి నర్సింహారావు, ముత్తిబోయిన రాంమూర్తి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల కేంద్రమైన



కామేపల్లిలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు దినోత్సవంను శనివారం కోలాహలంగా పండుగ వాతావరణంలో నిర్వహించారు. రైతులు, రైతు ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, ఉద్యోగులు, గ్రామస్తుల భాగస్వామ్యంతో కామేపల్లి సొసైటీ కార్యాలయం నుండి రైతు వేదిక వరకు భారీ ట్రాక్టర్లు, మోటార్ సైకిళ్ళతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం రైతు వేదికలో జరిగిన సమావేశంలో వారు రైతులను ఉద్దేశించి ప్రసంగించారు. రైతన్నల అభివృద్ధి, సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధియే తెలంగాణ సర్కార్ ప్రధాన లక్ష్యమన్నారు. వ్యవసాయ రంగ అభివృద్ధికి పెద్దపీట వేసిన ఘనత తెలంగాణ సర్కార్‌కే దక్కుతుందన్నారు. మన తెలంగాణ దేశానికే అన్నపూర్ణ అన్నారు. రైతన్నకు మరింతగా



దేశవ్యాప్తంగా గుర్తింపు రావాలని, అభివృద్ధి ప్రభుత్వానికి అండగా నిలవాలన్నారు. దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సీఎం కేసీఆర్ సందేశాన్ని సభలో చదివి వినిపించారు. తొలుత ర్యాలీని రైతుబంధు మండల కోఆర్డినేటర్ అచ్చయ్య, ఏవో బి.తారాదేవి ప్రారంభించారు. ఘనంగా నిర్వహించిన రైతు దినోత్సవ కార్యక్రమంలో మండల స్పెసల్ ఆఫీసర్ జి.రవిబాబు, ఎంపీడీవో కె.విజయభాస్కర్‌రెడ్డి, తహాశీల్దార్ కోట రవికుమార్, ఎంపీవో జీవీఎస్, ఏపీవో శ్రీరాణి, ఎంఈవో కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఏఈవో వేదిత, పంచాయితీ కార్యదర్శులు పెండ్ర అనిల్‌కుమార్, హట్కార్ పార్వతి, రమేష్, రవి, ఎస్‌బిహెచ్ అధికారులు, సిబ్బంది, ఐసీడీఎస్



సూపర్‌వైజర్ వి.లలితమ్మ, అంగన్వాడీ టీచర్లు, ఆర్కేపురం సర్పంచ్ జర్పల రామారావు, రైతులు అజ్మీర రాజునాయక్, బి హేమ్లు, అజ్మీర మాన్సింగ్, అజ్మీరా సుశీలబాయి, కొమ్మినేని భద్రయ్య, దీవెల రంగయ్య, తాటిపల్లి నర్సింహారావు, గండమాల చందర్‌రావు, కన్నమాల రాంబాబు, కన్నమాల శ్రీను, పంచాయితీ సిబ్బంది అజ్మీరా నవీన్, అజ్మీర రమేష్, శీలపాక శేషయ్య, పెరుగు శ్రీను, కన్నెబోయిన హన్మంతరావు, అంగన్వాడీ టీచర్లు పిడమర్తి ఉపేంద్రమ్మ, వసంత, సత్యవతి,



నిర్మల, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆనందోత్సవంతో మహిళా రైతులు, రైతు సమన్వయ సమితి సభ్యులు, మండల రైతు బంధు కోఆర్డినేటర్ అచ్చయ్య, ఏవో తారాదేవి, వైస్ ఎంపీపీ విజయలక్ష్మి, ఉప సర్పంచ్ అర్జున్‌లు వేసిన నృత్య ప్రదర్శనలు అందరినీ ఎంతగానో అలరించాయి. వేడుకల్లో పాల్గొన్న సుమారు 1000మందికి భోజనం వడ్డించారు. కొత్త లింగాలకు చెందిన ప్రముఖ కళాకారుడు నరాటి చంద్రమోహన్ ఆధ్వర్యంలో వారి బృందం రైతు దినోత్సవం పై ప్రదర్శించిన కళారూపాలు రైతన్నలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. చూపరులను సైతం అలరించాయి. అదే విధంగా మండల పరిధిలోని కొమ్మినేపల్లి, ముచ్చర్ల, మద్దులపల్లి, పాతలింగాల, ఎ ్గాన్నెకల్లు రైతువేదికలలో కూడా రైతు దినోత్సవంను ఘనంగా నిర్వహించడం జరిగింది.

# రైతులకు అండగా బీఅర్ఎస్ ప్రభుత్వం: ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి

*హాలియా, ప్రభాతవార్త. జూన్ 3:*

దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుబంధు, రైతు భీమా, 24 గంటల ఉచిత విద్యుత్, నాణ్యమైన ఎరువుల, విత్తనాలు అందిస్తూ రైతులకు అండగా బీఅర్ఎస్ ప్రభుత్వం ఉందని ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి అన్నారు. శనివారం అనుముల మండలం ముక్కమాల గ్రామంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన రైతు దినోత్సవ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ రైతు పండించిన ధాన్యాన్ని రైతు కల్లాల వద్దనే మద్దతు దరతో కొనుగోలు చేస్తూ రైతులకు అన్ని విధాలుగా అండగా నిలుస్తున్న ఏకైక ప్రభుత్వం బీఅర్ఎస్ ప్రభుత్వమన్నారు. కార్యక్రమంలో అనుముల మండల ఎంపీపీ సుమతిపురుషోత్తం, సర్పంచ్ గోనే నరేందర్‌రావు పాల్గొన్నారు.




## మొక్కలు నాటిన వైద్యాధికారి శ్రావణ్‌కుమార్

*నేలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:*



వైద్య ఆరోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు జన్మదినోత్సంను పురస్కరించుకుని శనివారం నేలకొండపల్లి లోని ప్రభుత్వ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ఆవరణ నందు తెలంగాణ పబ్లిక్ హెల్త్ మెడికల్ అసోసియేషన్ (టిపిహెచ్‌డిఏ), వైద్య ఆరోగ్య సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు, స్దానిక పిహెచ్‌సి వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య ఉద్యోగులు, సిబ్బంది మొక్కలు నాటారు. వైద్య సిబ్బంది ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటుదాం, మంత్రి హరీష్‌రావుకు బహుమతి నిద్దాం అనే లక్ష్యంతో ఈ మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టినట్లు హస్పిటల్ వైద్యాధికారి డాక్టర్ ఆర్.శ్రావణ్‌కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ ఏడుకొండలు, ఎంపిహెచ్‌ఈవో చంద్రశేఖర్, ల్యాబ్‌టెక్నీషియన్ ఈగ అనీల్‌కుమార్, స్దానిక సిహెచ్‌సి సిబ్బంది, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కేసిఆర్‌కు రైతులు ఉత్తరాలు పోస్టు

*నేలకొండపల్లి, జూన్ 3 ప్రభాతవార్త:*

రైతులకు రూ.లక్ష రుణమాఫీ చేస్తానని ఎన్నికల మేనిఫెస్టోలో హమీ ఇచ్చిన ముఖ్యమంత్రి కేసిఆర్ నేటి వరకు అమలు చేయక పోవడాన్ని నిరసిస్తూ డిసిసి అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాదు, టిపిసిసి రాయల నాగేశ్వరరావు పిలుపు మేరకు కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు ఆధ్వర్యంలో కాంగ్రేస్ శ్రేణులు, రైతులు శనివారం కొరట్లగూడెం గ్రామం నుంచి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఉత్తరాలను పోస్టు చేసారు. ఈ కార్యక్రమంలో రైతులు కొత్తపల్లి సుబ్బారావు, గుండా శంభయ్య, తోట సుబ్బారావు, సుంకర వెంకటేశ్వర్లు, బచ్చలకూరి వెంకయ్య, ప్రసాదు, డేగల సీతారావమ్మ పాల్గొన్నారు.

## కంటి తుడుపు చర్యగానే రైతు పథకాలు



*ఖమ్మం (రూరల్), జూన్ 3, ప్రభాతవార్త :*

ప్రభుత్వం రైతులకు అందిస్తున్న పథకాలు కంటి తుడుపు చర్యగానే ఉన్నాయని సీపీఐ ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ శనివారం పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలం చిన్న వెంకటగిరిలోని రైతు క్లస్టర్‌లో ఎదులాపురం, పెద్దతండా, బారుగూడెం, గుర్రాలపాడు, గుద్దిమల్ల గ్రామాల రైతులతో దశాబ్ది ఉత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా సురేష్ హాజరై మాట్లాడుతూ.... పంట పండించే రైతుకు కాకుండా రైతుబంధు పథకం, వేల ఎకరాలు కలిగిన భూస్వాములకు ఉపయోగపడుతుందన్నారు. సన్న, చిన్న కారు రైతులు ఉన్న కొంత భూమికి అప్పులు చేసే వ్యవసాయం చేసుకుంటున్నారని, వేల ఎకరాలు కలిగిన వాళ్ళు రూ. లక్షలు అర్జిస్తున్నారన్నారు. రైతులకు రుణమాఫీ చేస్తానని చెప్పి 4సంవత్సరాలు అయినప్పటికి నేటి వరకు ఆ ఊసునే ఈ ప్రభుత్వం మర్చిపోయిందన్నారు. అదే విధంగా 4 పర్సెంట్ వడ్డీ, యంత్ర లక్ష్మీ పథకం అటకెక్కిందని ఆరోపించారు. హంగు ఆర్బాటాలతో కొనుగోలు కేంద్రాల ఏర్పాటు చేసినప్పటికి అవి రైతులకు ఉపయోగపడటం లేదన్నారు. ఇటు ప్రభుత్వం కొనుగోలు చేయక అటు ప్రైవేటు వారికి అమ్మే వీలు లేకుండా రైతుని నట్టేట ముంచారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా

# సురక్షా దినోత్సవ్ ర్యాలీని విజయవంతం చేయాలి





## : పోలీస్ కమిషనర్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని ఆదివారం నిర్వహించే సురక్షా దినోత్సవ్ ర్యాలీని ప్రనజల విస్తృత భాగస్వామ్యంతో విజయవంతం చేయాలని పోలీస్ కమిషనర్ విష్ణు ఎస్. వారియర్ తెలిపారు. పోలీస్ అధికారులతో శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పోలీసు శాఖ ద్వారా జరుగుతున్న రక్షణ, శాంతి భద్రతల పరిరక్షణ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ ర్యాలీ నగరంలోని సర్దార్ వల్లభాయి పటేల్ స్టేడియం నుండి ప్రారంభమై శ్రీశ్రీ సర్కిల్ మీదుగా యాటర్న తీసుకొని విఆర్‌కే సిల్క్, ఇల్లందు క్రాస్ రోడ్డు, జెడ్పి సెంటర్, ఆదిత్య థియేటర్, చెరువు బజార్, చర్చికంపౌండ్, పోలీస్ కమిషనర్ కార్యాలయం, మార్కెట్ రోడ్డు, గాంధీ చౌక్, పీఎస్ఆర్ రోడ్డు, కాల్వోడ్డు, నయాబజార్, మయూరి సెంటర్, పాత బస్‌స్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన సభ ప్రాంతానికి చేరుకుంటారు. ర్యాలీలో ప్రజలు, ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల ఉద్యోగులు, పోలీస్ సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నాలని విజ్ఞప్తి చేశారు. పోలీసు ప్రతిభ విజయాలకు సంబంధించి ఈ ర్యాలీలో వివరించడం జరుగుతందని తెలిపారు. పెట్రో కార్, బ్లూ కోర్స్, డయల్ 100, పోలీసు సాంకేతికత, సైబర్ సెక్యూరిటీ, కమ్యూనిటి కార్యక్రమాలు, షీ టీమ్స్, భరోసా సెంటర్, పాస్పోర్ట్ వెరిఫికేషన్, సీసీ టీవీ కెమెరాల ఏర్పాటు, పోలీసు ప్రజల సత్సంబంధాలు, స్నేహపూర్వక పోలింగ్, నేరాల నియంత్రణలో ప్రజల భాగస్వామ్యం, కోర్టు మానిటరింగ్, పోలసీఉ పని విభాగాలు, పోలీసు కమ్యూనికేషన్ వ్యవస్థ మొదలగు అంశాలపై పౌరులకు వివరించడం జరుగుతుందన్నారు. ర్యాలీ అనంతరం సాయంత్రం జెడ్పి సెంటర్ నుండి పోలీస్ బ్యాండ్‌తో మయూరి సెంటర్ వరకు పాదాయాత్ర ఉంటుందని తెలిపారు. అనంతరం సాయంత్రం పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్ తెలంగాణ సాంప్రదాయాన్ని సంస్కృతిని ప్రతిబింబించే విధంగా కళాకారులతో ప్రదర్శనలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమం అనంతరం సామూహిక భోజనాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌరులు, ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు, మీడియా ప్రతినిధులు, ఉద్యోగులు స్వచ్ఛందంగా పాల్గొనాలని పోలీస్ కమిషన్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి సుభాష్ చంద్రబోస్, ట్రైనీ ఏఎస్పీ అవినాశ్‌కుమార్, ఏసీపీ రామోజీ రమేష్, గణేష్, ప్రసన్న కుమార్, వెంకటస్వామి పాల్గొన్నారు.



# హజ్ యాత్రికుల అవేర్నెస్ కోసం డైరీ ఉపయుక్తం

## -డైరిని ఆవిష్కరించిన మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాస్ యాదవ్

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** హజ్ యాత్రికుల సందేహాల నివృత్తి కోసం, అధికారుల, హజ్ బోర్డ్ చైర్మన్ అండ్ సభ్యుల ఫోన్ నెంబర్లు, సలహాలు సూచనలతో కూడిన అందరి ఫోన్ నెంబర్లతో హజ్ పిల్ గ్రిమ్స్ 2023 డైరిని మంత్రులు మహమద్ అలీ, తలసాని శ్రీనివాస్ యదవ్‌లు హైదరాబాద్‌లో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హజ్ యాత్రికుల కోసం విమాన రాకపోకలు, మక్కా అండ్ మదీనా సందర్శనకు చెందిన ప్రాంతాల అధికారులు, పలు వైద్యశాలలు, బులెన్స్‌లు, తెలంగాణ రాష్ట్ర హజ్ బోర్డు చైర్మన్, బోర్డు కమిటీ సభ్యులు, ఆల్ ఇండియా హజ్ బోర్డు కమిటిల సభుప్యలు, చైర్మన్లు, ఉన్నతాధికారుల ఫోన్ నెంబర్లతో కూడిన వివరాలను పొందుపరచడం అబినందనీయమన్నారు. ఆధ్యాత్మికులకు హజ్ యాత్రకు ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో భాగంగా ఈ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హజ్ బోర్డ్ చైర్మన్ మహమ్మద్ సలీం, సభ్యులు బారాసా ఖమ్మం 23వ డివిజనన కార్పొరేటర్ షేక్ మక్బూల్, ఐఎఫ్ఎస్ ఉల్లా, ఇర్ఫాన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ లోక్ అదాలత్‌ను విజయవంతం చేయండి

## - జిల్లా జడ్జి వసంత్ పాటిల్



**కొత్తగూడెం లీగల్, జూన్ 3 - ప్రభాతవార్త:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టులో జూన్ 10న జరిగే జాతీయ అదాలత్‌లో ఎక్కువ కేసుల పరిష్కారం కోసం కృషి చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి న్యాయమూర్తి పి.వసంత్ పాటిల్ అన్నారు. శనివారం జిల్లా కోర్టు కాన్ఫరెన్స్ హాల్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో తెలిపారు. ఇన్సూరెన్స్ కంపెనీ ప్రతినిధులు తమ కేసులను లోక్ అదాలత్‌లో రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. మోటార్ వాహన ప్రమాద బాధితుల కేసుల్లో కక్షిదారులకు న్యాయం జరగాలని సూచించారు. లోక్ అదాలత్‌లో రాజీపడటం వల్ల కక్షిదారులకు సమయం, డబ్బు వృధా కాజాలదని అన్నారు. ఇన్సూరెన్స్ కంపెనీ వారీగా పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పరిష్కరించుకోవాలని న్యాయమూర్తి సూచించారు. ఈ కార్యక్రమంలో మొదటి అదనపు జిల్లా న్యాయమూర్తి ఎం.శ్యాంశ్రీ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి, మొదటి అదనపు సీనియర్ సివిల్ జడ్జి ఏ.నీరజ, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, వైస్ ప్రెసిడెంట్ రమేష్, మానిటరింగ్ కమిటీ మెంబర్ జీవీకే మనోహర్‌రావు, ఏజీపీ బాబురావు, ఎస్వీ రామారావు, పురుషోత్తం రావు, మెండు రాజమల్లు, ఇన్సూరెన్స్‌కు సంబంధించి సీనియర్ న్యాయవాదులు కొత్తపల్లి రామారావు, గాదె రామచంద్రారెడ్డి, రావి విజయ్ కుమార్, అంబటి రమేష్, జిల్లా ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ రాంప్రసాద్‌రావులు పాల్గొన్నారు.

# సురక్షా దినోత్సవ వేడుకల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి

## - జిల్లా ఎస్పీ వినీత్



**కొత్తగూడెం క్రైం, జూన్ 3 - ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించబోయే సురక్షా దినోత్సవ వేడుకల్లో జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ప్రముఖులు ప్రతీ ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ వినీత్ కోరారు. సురక్షా దినోత్సవ వేడుకల్లో భాగంగా ఆదివారం ఉదయం జిల్లా పోలీస్ వాహనాలతో ఒక భారీ ర్యాలీని నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. లక్ష్మీదేవిపల్లి సెంట్రల్ పార్కు వద్ద నుంచి మొదలయ్యే ఈ ర్యాలీ పాల్వంచ దమ్మపేట సెంటర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం, ఇల్లెందు క్రాస్‌రోడ్, గణేష్ టెంపుల్, రైల్వే స్టేషన్, ఎస్పీ కార్యాలయం, సింగరేణి హెడ్డాఫీస్, రామవరం ఫారెస్టు చెక్‌పోస్టు, పోస్టాఫీస్ సెంటర్, విద్యానగర్‌కాలనీ బైపాస్‌రోడ్, చుంచుపల్లి పోలీస్ స్టేషన్ నుంచి యూ టర్న్ తీసుకొని ప్రకాశం స్టేడియం వద్ద ముగుస్తుందని అన్నారు. పోలీసు వాహనాల ప్రాముఖ్యతను ప్రజలందరికీ తెలియపర్చడమే ఉద్దేశంగా ఈ ర్యాలీని ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. అనంతరం జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్ హేమచంద్రాపురంలో జిల్లా పోలీసుల ఆధ్వర్యంలో పోలీసుల పనితీరును సూచించే విధంగా పోలీస్ శాఖలో వినియోగిస్తున్న సాంకేతికత విశిష్టతు తెలియపర్చే విధంగా స్టాల్స్‌ను ఏర్పాటు చేయడంతో పాటు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు.

